




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం బాపట్ల

బుధవారం 30 జులై 2025 పేజీలు 8


- 14 ఏళ్ళ తర్వాత కొండేపి పంచాయతీకి ఎన్నికలు
- ప్రతి కార్యకర్త ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి
- ఏడాదిలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి
- గెలుపే లక్ష్యంగా ఐక్యతతో క్యాడర్ పని చేయాలి
- కొండేపి గ్రామ టిడిపి నేతలతో మంత్రి డాక్టర్ స్వామి దిశానిర్దేశం

## గెలుపే లక్ష్యం కావాలి

టంగుటూరు, మేజర్‌న్యూస్: కొండపి పంచాయతీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం మండలం లోని తూర్పునాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో కొండపి గ్రామ టీడీపీ నాయకులతో మంత్రి స్వామి సమావేశమయ్యారు. ఆగస్టు 10న కొండపి పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మంత్రి నాయకులతో చర్చించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మిగతా 6లో





### ప్రభుత్వ పాఠశాలల్లో

## మౌలిక వసతుల కల్పనపై శ్రద్ధ

**పి4 పథకం అంటే బడుగులకు గొడుగు వంటిదే**

**సైకిళ్ల పంపిణీలో ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**



అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను అన్ని విభాగాల్లోనూ అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని కొరిశపాడు మండలం తిమ్మనపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సుమారు 131 మంది విద్యార్థులకు ఆయన ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలతో పాటు విద్యార్థులతోనూ మంత్రి మాట్లాడారు. పుస్తకాలు, యూనిఫాంతో పాటు మధ్యాహ్న భోజనం నాణ్యతపై పలువురిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు సంబంధించి ఇంకా ఏమైనా అవసరాలున్నాయా అంటూ విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాలకు ప్రహరీ గోడతో పాటు పాత భవనం స్థానంలో కొత్తది కావాలంటూ కొందరు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రహరీ గోడతో పాటు పాఠశాలకు నూతన భవనాన్నిఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా విద్యార్థులకు ఇబ్బంది లేకుండా పాఠశాల వరకు తారు రోడ్డు వేయిస్తామని చెప్పారు. అనంతరం గ్రామ స్థాయిలో మిగతా 6లో

### డిసెంబర్‌లోగా ఒంగోలు

## రూపురేఖలను మారుస్తాం

- వ్యాపారస్తుల అంగీకారంతోనే ట్రంక్ రోడ్డు విస్తరణ పనులు
- కూటమి నేతలను కలుపుకుని అభివృద్ధి పనులు చేపడుతున్నాం
- చిల్లర రాజకీయాలు నాకు చేతకాదని ప్రజలకు తెలుసు
- నగర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం
- కౌన్సిల్‌లో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ స్పష్టం
- మేయర్ సుజాత అధ్యక్షతన అజెండాలో 124 అంశాలు, 7 రద్దు, 117కు ఆమోదం
- చెత్తను పరిశుభ్రపరిచే వాహనాలు ప్రారంభం






ఒంగోలు, మేజర్‌న్యూస్ : పద్ధతి మార్చుకోండి... సీరియస్‌గా పని చేయడం నేర్చుకోండి.. పక్కా సమచారం లేకుండా కౌన్సిల్‌కు ఎలా వస్తారని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మేయర్ గంగాడ సుజాత అధ్యక్షతన మంగళవారం ఒంగోలు నగరపాలకసంస్థ కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. కౌన్సిల్ సమావేశ మందిరంలో మంగళవారం ఉదయం 12 గంటలకు కౌన్సిల్ ప్రారంభమైంది. ఈ కౌన్సిల్‌కు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ కుమార్, మిగతా 6లో

## ఆగస్టు 2న దర్శికి సీఎం రాక

### అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభం



దర్శి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగస్టు 2న దర్శిలో పర్యటించనున్నారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన అన్నదాత సుఖీభవ పథకాన్ని దర్శిలో లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఆగస్టు 2న ప్రకాశం జిల్లా పర్యటనలో భాగంగా దర్శిలో సీఎం చంద్రబాబు పర్యటించనున్నారు. అదే రోజున అన్నదాత సుఖీభవ పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారని తెలుగుదేశం పార్టీ వర్గాల నుంచి అందిన సమాచారం. సీఎం చంద్రబాబు పలు అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన చేయనున్నట్లు, గత వైసిపి ప్రభుత్వం హయాంలో నిర్వీర్యం ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ పనులు పునః ప్రారంభించనున్నట్లు తెలిసింది.

## 62 పనులు మంజూరులో 59 సర్వే పూర్తి

**సూర్యప్రతినిధి, బాపట్ల**

విద్యుత్ ఫీడర్స్ విభజన, విద్యుత్ రంగం పునరుద్ధీకరణ పథకం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఏపి చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్ తెలిపారు. విద్యుత్ ఫీడర్స్ విభజన, విద్యుత్ రంగం పునరుద్ధీకరణ పథకం అమలు తీరుపై విద్యుత్ శాఖాధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమీక్ష నిర్వహించారు. విద్యుత్ సరఫరాలో ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. బాపట్ల జిల్లాలో మొత్తం 62 పనులు మంజూరు కాగా, 59 పనులకు సర్వే పూర్తయిందన్నారు. ఇప్పటికే 16 పనులు పూర్తికాగా, 20 పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. నేటికీ 15 పనులు





ప్రారంభించకపోవడం ఏమిటని గుత్తేదారులను నిలదీశారు. మిగిలినవి వివిధ దశల్లో ఉండడంపై ఆరా తీశారు. ఫీడర్ విస్తరణ, ఆధునికీకరణ, అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. 33 కెవి సబ్ స్టేషన్ లో ఓవర్లోడ్ అవుతున్న 12 ఫీడర్ విస్తరణ పనులలో 9 పూర్తి కాగా, మూడు మొదలు కాకపోవడంపై వివరాలు అడిగి మిగతా 8లో

- నాణ్యమైన విద్యుత్తు పంపిణీకి ప్రభుత్వం కృషి
- కాలం చెల్లిన విద్యుత్తు స్తంభాలు తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలి
- పనులు చేయడంలో గుత్తేదారుల జాప్యం తగదు
- స్మార్ట్ మీటర్ల ఏర్పాటు వేగంగా పూర్తి చేయాలని ఆదేశాలు
- బాపట్ల జిల్లా సమీక్షలో ఏపి చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ ఉపయోగం

నగరం, మేజర్‌న్యూస్: లైంగిక వేధింపులు, బెదిరింపులు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో విద్యార్థులకు శక్తి యాప్ ఎంతో ఉపయోగపడు తుందని ఎస్‌ఐ భార్గవ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఈదుపల్లి ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీషు మీడియం హైస్కూలు విద్యార్థులకు శక్తి యాప్‌పై అవగాహన కల్పించి మాట్లాడుతూ సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రస్తావిస్తూ, ఆపదలో ఉన్నప్పటికీ భయపడకుండా శక్తి యాప్ ద్వారా ధైర్యంగా ఎదుర్కోవచ్చన్నారు. శక్తి యాప్‌లో ఒక్క బటన్ నొక్కితే తక్షణమే పోలీసు సాయం పొందవచ్చని, ముందుగా నమోదు చేసుకున్న బంధువులు, స్నేహితుల మొబైల్ నంబర్లకు వెంటనే సందేశం వెళ్ళి వారిని కూడా అప్రమత్తం చేసి రక్షణ కల్పనకు తోడ్పడుతుందన్నారు. విద్యార్థులకు ఫోక్సో చట్టం పైన, గుడ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు. పాఠశాల కరస్పాండెంట్ ఎం. యోనాబాబు మాట్లాడుతూ రక్షణ సాధనంగా స్మార్ట్‌ఫోన్‌ను ఎలా ఉపయోగించుకోవాలో విద్యార్థులకు అవగాహనతోపాటు వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించిందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నాగరాజు, సిబ్బంది, రేపల్లె సబ్ డివిజన్ శక్తి యాప్ టీం తదితరులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాన్ని రైతులు నమ్మవద్దు: ఏవో



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల పరిధి లో యూరియా కొరత అంటూ వస్తున్న అసత్య ప్రచారాలను రైతులు నమ్మవద్దని మండల వ్యవసాయ అధికారి బి.బ్రహ్మారెడ్డి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని మొత్తం18 ఎరువుల దుకాణాలు ఉన్నాయన్నారు. ఆయా దుకాణాలలో యూరియా 530.405 టన్నులు, డి.ఏ.పి. 296.5 టన్నులు,కాంప్లెక్స్ 216.2 టన్నుల నిల్వలు ఉన్నాయని తెలిపారు. ఇంకా మండలం లోని రైతుల అవసరాల మేరకు యు రియా 120 టన్నులు,డిఏపి 80 టన్నులు ఇండెంట్ ను పెట్టడం జరిగిం ద న్నారు. కావున రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచిం చారు. ఎవరైనా,ఏ దుకాణంలోనైనా యూరియా ఎక్కువ ధరలకు అమ్ముతు న్నట్ల యితే తమ దృష్టికి తీసుకురావాలని వ్యవసాయ అధికారి బ్రహ్మారెడ్డి కోరారు.

## ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకరణాల నిర్ధారణ



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: సమగ్ర శిక్ష,కృత్రిమ అవయవాల తయారీ కేంద్రం(అలంకో)సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల ఉపకరణాల నిర్ధారణ శిబిరం ఎంపీపీ ఎస్ బి ఎఫ్ ఎస్ కొల్లూరు నందు ఈనెల 31వ తేదీ గురువారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించబడుతుందని మండల విద్యాశాఖ అధికారి నీలం దేవరాజ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలల లో 18 సంవత్సరాలు లోపు వయసు గల విద్యార్థులు ఆధార్ కార్డ్,రేషన్ కార్డ్,సదరం సర్టిఫికెట్, కాస్ట్ సర్టిఫికెట్,రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని ఈ శిబిరమునకు హాజరు కావాలని వి.జ్ఞాన జ్యోతి మండల విద్యాశాఖ అధికారి (కొల్లూరు) తెలియజేశారన్నారు. భట్టిప్రోలు, కొల్లూరు, వేమూరు, అమృత లూరు, చుందూరు మండలాలలో గల ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.



## కొత్తకోట, కొమ్మమూరు గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్తకోట, కొమ్మమూరు గ్రామాలలో జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి డి.శ్వేత మాట్లాడుతూ మిరప సాగు చేస్తున్న రైతులు గట్ల మీద వైరస్ క్రిములను స్థావరాలుగా ఉన్న కలుపు మొక్కలు లేకుండా శుభ్రం చేసుకోవాలి అన్నారు. పొలం చుట్టూ 2-3 వరసలు జొన్న లేదా మొక్కజొన్న రక్షణ పం టగా వేసుకోవాలి. వైరస్ నివారణకు మందు లేదు కాబట్టి వాటి వ్యాప్తికి దోహదపడే రసం పీల్చే పురుగులను అరికట్టడం ద్వారా వైరస్‌ను సమర్థ వం తంగా నిర్మూలించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# పెన్షన్ పితామహుడు డి.ఎస్.నకారా వర్ధంతి

అద్దంకి, మేజర్‌న్యూస్: పెన్షన్ ఉద్యమానికి మార్గదర్శకుడిగా పేరు గాంచిన డి.యస్. నకారా వర్ధంతిని అద్దంకి విశ్రాంత ఉద్యోగుల సంఘం మంగళవారం ఘనంగా నిర్వహించింది. భాగ్యనగర్ 4వ లైనులోని సంఘ భవనంలో ఉదయం 10 గంటలకు ప్రారంభమైన కార్యక్రమానికి సంఘ అధ్యక్షులు అడుసుమల్లి అనంత కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. సంఘఅభివృద్ధికి అందరం కలసి కట్టుగా పని చేద్దామని అధ్యక్షులు పిలుపు నిచ్చారు. మొదటగా నకారా విగ్రహానికి పుష్పమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ ఆర్.జె.డి డా.యు. దేవపాలన మాట్లాడుతూ నకారా సేవలను స్మరించుకున్నారు. ఆయన దేశవ్యాప్తంగా లక్షలాది మంది





ఉద్యోగుల జీవితాల్లో వెలుగు నింపిన పాత్రను గుర్తుచేశారు. అలాగే విశ్రాంత ప్రిన్సిపాల్ యస్. శంకరరెడ్డి సంఘానికి రూ.20,000 విలువైన కంప్యూటర్, సి పి.యు అందచేశారు. సంఘ అభివృద్ధికి విశేషంగా సహకరించిన మేడం జయారాణి, నర్రా గోపాల్, యస్. శంకరరెడ్డి ,మక్కెన వెంకటేశ్వర్లను సభలో ఘనంగా సత్కరించారు. నిమ్మరాజు నాగేశ్వరరావు (కార్యదర్శి), వారణాసి రఘురామశర్మ (కోశాధికారి) ,విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, పి.బ్రహ్మానందం, పల్లెపు ఆంజనేయులు, కె.రామ్మోహనరావు, కె.అం జమ్మ,యమ్. రాధాకృష్ణమూర్తి, ఎ.సి.హెచ్. యోగ య్య, టి.కృష్ణయ్య, కె.సత్యం మాస్టారు, పి. అంకయ్య, షేక్ మస్తాన్, మారం కోటేశ్వరరావు, డి.శరభారెడ్డి, సీతా రామశాస్త్రి కె.పాపారావు, జాగర్లమూడి శ్రీనివాసులు, బత్తుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులు సంఘటితంగా పోరాడాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మోటారు వాహన డ్రైవర్లపై పెను భారాలను మోపేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిట్ అండ్ రన్ చట్టానికి వ్యతిరేకంగా ఆటో కార్మికులు సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐటీ యూసీ రాష్ట్ర సమితి సభ్యులు పి.నాగాంజనేయులు పిలుపునిచ్చారు. భట్టిప్రోలు మెయిన్ బస్టాండ్ వద్ద శ్రీ లక్ష్మి గణపతి ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ (ఏఐటియుసి) నూతనంగా నిర్మించిన యూనియన్ జండా దిమ్మె ఆవిష్కరణ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సభకు యూనియన్ అధ్యక్షులు కట్టా వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. నాగాంజనేయులు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ కేంద్రాలు బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులపై తనుభారాలను మోపుతూ కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందని ఆయన ఆరోపించారు. గతంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ఆటోలను కొను గోలు చేసుకునేందుకు సబ్సిడీ ద్వారా రుణాలు మంజూరు చేయటం జరిగేదని గత ఆరు సంవత్సరాలు గా ఆయా కార్పొరేషన్ ద్వారా ఎలాంటి రుణాలు ను మంజూరు చేయకపోవుట పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సభలో ఏఐటియుసి వేమూరు నియోజకవర్గ అధ్యక్షులు బందారు శ్రీనివాసరావు,ఆటో యూనియన్ నాయకులు నాగూర్ మీరా,జగన్నాథం వెంకటే శ్వరరావు, పీటర్ పాల్,కట్టా సుబ్బారావు పాల్గొన్నారు.

## పిల్లలకు పోషకాలతో కూడిన ఆహారం అందించాలి



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ క్రాఫ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామ బాలల రక్షణ కమిటీ, బలిజేపల్లి, పంచాయతీ అధ్యక్షతన చావలి, బలిజేపల్లి, కోడిపర్రు,పెరవలిపాలెం, వేమూరు, జంపని వరహాపురం, పోతుమర్రు గ్రామాలలో బాలల స్నేహ న్యూట్రి కిచెన్ గార్డెన్ విత్తనాలను ఆయా గ్రామ అంగన్వాడి వర్కర్లకు, బాలల రక్షణ కమిటీ సభ్యులు అంగన్వాడి టీచర్లకు పోతుమర్రు ఎంపీటీసీ ఈపూరి కుసుమ చేతుల మీదుగా అందజే శారు. ఈ సందర్భంగా చైల్డ్ అడ్వకేసి ఫోరం సంస్థ ప్రతినిధి శ్రీనివాసరావు మాట్లాడు తూ మొత్తం 14 రకాల విత్తనాలను సరఫరా చేయ డం జరిగిందన్నారు. ఈ విత్తనా లు ఆ గ్రామం పరిధిలో ఉన్న అంగన్వాడీ సెంట ర్లో ఖాళీ ప్రదేశంలో నాటి వాటిని పెంచి పిల్లలకు మంచి ఆహారం ఇవ్వాలని ఉద్దేశంతో ఈ న్యూట్రి గార్డెన్ విత్తనాలను ఇవ్వటం జరిగిందని చైల్డ్ అడ్వకేసి ఫోరం సంస్థ ప్రతినిధి శ్రీనివాస రావు తెలియజేశారు. ముఖ్య అతిథిగా చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సిడీపీఓ శ్రీలక్ష్మి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ క్రాఫ్ ట్రస్ట్ వారు మా అంగన్వాడి సెంటర్లలో ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ విత్తనాలను అంగన్వాడి సెంటర్లో పెంచి పిల్లలకు పెట్టాలని అంగన్వాడి వర్కర్లకు అందరికి సూచించారు. ఆయా గ్రామ అంగనవాడి వర్కర్లు,గ్రామ పెద్దలు, బాలల రక్షణ కమిటీ సభ్యులు చావలి వి ఆర్ ఓ సుజాత, నాగభూ షణం చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ క్రాఫ్ ట్రస్ట్ కోఆర్డినేటర్లు కీర్తన,సుధారాణి,సి ఎల్‌సి వాలంటీర్లు పాల్గొన్నారు.

## మల్లె తోటల్లో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: మల్లె తోటలలో సమగ్ర సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని మండల ఉద్యాన అధికారిణి ఎస్ దీప్తి సూచించారు. పేరాయపాలెం మరియు మోదేపల్లి గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగంగా ఆమె మాట్లాడుతూ మల్లె తోటలలో మొగ్గ తొలుచు పురుగు గమనించడం జరిగిందని దీని నివారణ కొరకు థయోమిథాగ్జామ్ 1.5 ఎం.ఎల్. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు బి ఎఫ్రాయిము మాట్లాడుతూ వరి పంటకు పంటల భీమా పథకం వర్తిస్తుంది అని రైతులు ఎకరాకు 800 చెల్లించి నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకట కృష్ణ మాట్లాడుతూ నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దని ఈ సంవత్సరం నల్ల బర్లీ పొగాకు నిషేధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పృథ్వి సాయి, రామ కృష్ణ, వీరయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## దర్శకుడు శ్రీనివాస్ యాదవ్‌కు ఎమ్మెల్యే అరవింద్‌బాబు సత్కారం

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన దర్శకుడు అచ్చన శ్రీనివాస్ యాదవ్ ను మంగళవారం నర్సరావుపేటలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమములో శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు సత్కారించారు. రేపల్లె నియోజకవర్గ పరిధిలోని ఆరెపల్లి పంచాయతి కురప్పాలెం గ్రామంలో నివాసం ఉంటున్న శ్రీనివాస యాదవ్ గతంలో ' ఫ్రెండ్స్ కాలనీ' చిత్రానికి దర్శకత్వం వహించారు. అంతకుముందు ఈవీవీ సత్యనారాయణ లాంటి ప్రముఖ దర్శకుల వద్ద సహాయ దర్శకుడిగా పనిచేశారు. ప్రస్తుతం సెటిల్మెంట్ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో ఒక షెడ్యూల్ ను చెరుకుపల్లి, నిజాంపట్నం, బాపట్లలో చిత్రీకరిస్తున్నట్లు ఆయన మంగళవారం చెరుకుపల్లిలో మీడియాకు తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ (ఏపీ మా)వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ దర్శకుడు దోనేపూడి దిలీప్ రాజా పాల్గొన్నారు.



## వరి పంటకు బీమా నమోదు చేసుకోవాలి: మహమ్మద్ ఫరూక్

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి ఫజల్ బీమా యోజన పథకం కింద మండలంలోని ప్రతి రైతు బీమా నమోదు చేసుకోవాలి అని మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ అన్నారు. మంగళవారం మండలంలోని పొన్నపల్లి, నడింపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 సంవత్సరాల సంబంధించి బీమా ఎకరానికి 800 రూపాయలు ఆగస్ట్ 15వ తేదీ లోపు టాటాఏ 1జి ఇన్సూరెన్స్ పేరుకు బ్యాంకులో గాని సిఎస్ సెంటర్లో గానీ చేసుకోవాలన్నారు. పంట రుణం తీసుకున్న రైతులకు పంట రుణం తీసుకున్నప్పుడే ప్రీమియం జమవుతుందన్నారు. పంట రుణం తీసుకొని రైతులు రైతు సేవ కేంద్రం నందు డిజిటల్ క్రాఫ్ ఏరియా సర్టిఫికెట్ తీసుకుని బ్యాంకు వెళ్లి చెల్లించాలన్నారు. దీనివల్ల తుఫాన్లు కరువు వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాల్ల వలన పంట దిగుబడి నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రమేష్, ఏఈఓ రామకృష్ణ ఎంపీఈవోలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పియంశ్రీ పాఠశాలలకు ప్రత్యేక సదుపాయాలు: ఎంఇఓ




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పియంశ్రీ పాఠశాలలకు ప్రభుత్వం అత్యుత్తమ బోధన సదుపాయాలు కల్పించినట్లు ఎంఇఓ ఆర్.కొండారెడ్డి అన్నారు. మంగళవారం సి.ఎస్.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పియంశ్రీ పాఠశాలల అయిదవ సంవత్సరం వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు పియంశ్రీ పథకం కింద స్కౌట్స్ అండ్ గైడ్స్ అమలుకు మంజూరు చేసిన నిధులకు విద్యార్థులకు స్కౌట్స్ గైడ్స్ యూనిఫామ్ దుస్తులు ధరించి పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ ప్రభుత్వం పియంశ్రీ పాఠశాలలకు స్కౌట్స్ గైడ్స్ నిర్వాహణకు 50వేలు, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు 25వేల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు అదేవిధంగా పియంశ్రీ పాఠశాలలకు క్రీడామైదానాలు అభివృద్ధి,ల్యాబులు, సైన్స్ లేబరోటరీ, గ్రంధాలయలు ఇతర వసతులు కల్పిస్తున్నట్లు పియంశ్రీ పాఠశాలలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ కొండారెడ్డి, సీఆర్పీ సతీష్, ఇంచార్జి హెచ్‌యం శ్రీనివాస్, స్కౌట్స్ గైడ్స్ విద్యార్థులు ఉన్నారు.

## చిన్నగంజాంలో బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి, పర్చూరు వైసీపీ ఇంచార్జి గాదే మధుసుదనరెడ్డి పిలుపు మేరకు మండల వైసీపీ అధ్యక్షుడు మున్నం వెంకట నాగేశ్వర రెడ్డి అధ్వర్యంలో సోమవారం మండలంలోని చిన్న గంజాం టౌన్‌లో బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల నాయకులు గ్రామంలో ఇంటింటా పర్యటించి చంద్రబాబు మోసాలను ఎండగట్టారు. క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేయించి చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వీడియో రూపంలో వివరించారు. ఈ సందర్భంగా నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చేందుకు చంద్రబాబు అనేక హామీలు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక మోసం చేశారని మండిపడ్డారు. చంద్రబాబు మోసాలను ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త మీద ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్నం వెంకట నాగేశ్వరరెడ్డి,ఉపాధ్యక్షులు మేడికొండ సునీల్, వైస్ ఎంపిపి కాటుకూరి బాబురావు, నల్లమోపు సుబ్బారెడ్డి,షేక్ అహ్మద్–షా, కొల్లాటి ఏడుకొండలు, పాదర్తి ప్రకాష్, అమారా శ్రీనివాసరావు, పద్మనాభుని పవన్, మార్కాపురం రామారావు, వాటుపల్లి శ్రీరాములు, గెల్లి లక్ష్మాణ, ఆసోది సూర్యనారాయణ, గుమ్మడి ఉమశంకరరెడ్డి, షేక్ సైదా పాల్గొన్నారు.

## జైలులో భూపోరాట బాధితులకు సిపిఎం నేతలు పరామర్శ



ఒంగోలు, మేజర్‌న్యూస్: బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమ నాయకులను అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టిన విషయం అందరికీ విద్యుతమే. మంగళవారం సిపిఎం బృందం ఒంగోలులో ఉన్న జైలు వద్దకు వెళ్లి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు మాట్లాడుతూ కరేడులోని రామకృష్ణాపురంలో ముగ్గురు గిరిజన మహిళలను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపించారు. ఈ దుర్మార్గాన్ని అందరూ ఖండించాలని, కరేడులో పోలీసు నిర్బంధాన్ని ఆపితక్షణం 30(ఎ) యాక్టు ఉపసంహరించాలని, ఇండోసోల్ కంపెనీకి ఇవ్వదలిచిన భూముల అక్రమ కేటాయింపులు రద్దు చేయాలి వారు కోరారు. పరామర్శించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్.కె.మాబు, జిల్లా కమిటీ సభ్యులు కాలం సుబ్బారావు, బి.రఘురామ్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టి.శ్రీకాంత్, కరేడు గ్రామ వాసులువరమ్మ, వెంకటేశ్వర్లు, పద్మ, విజయ, సాయి కుమార్, వైష్ణవి, తదితరులు పాల్గొన్నారు.



## పోల్లాను పరామర్శించిన నూకసాని, గునుపూడి

పొదిలి, మేజర్‌న్యూస్: గత కొన్ని రోజులుగా ఒంగోలు వెంకటరమణ వైద్యశాలలో చికిత్స పొందుతున్న టిడిపి సీనియర్ నాయకులు. టిడిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పోల్లా నరసింహారావును జిల్లా టిడిపి అధ్యక్షులు. రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసానిబాలాజీ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్‌లు వెళ్లి పరామర్శించారు. అనంతరం వారు పోల్లా నరసింహారావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్ తో మాట్లాడి విషయాలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట టిడిపి నాయకులు ఉన్నారు.

## మలేరియా, డెంగ్యూపై అవగాహన



పొదిలి, మేజర్‌న్యూస్: ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఈగల పాడు గ్రామంలో మంగళవారం మలేరియా, డెంగ్యూ వ్యాధులపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. దోమల కొట్టకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దోమలు కుట్టకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి ఆరోగ్య సిబ్బంది వివరించారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి కృష్ణ, హెల్త్ అసిస్టెంట్ వివి నర్సారెడ్డి, సి హెచ్ ఓ సునీత,ఆరోగ్యకార్యకర్తలు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి దంపతులు



పొదిలి, మేజర్‌న్యూస్: కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి సుప్రభాత సేవలో మంగళవారం రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్‌కుమార్, సురేఖ దంపతులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మార్కాపురం నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. సుప్రభాత సేవలో అనిల్ దంపతులతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పొగాకు రైతులు నిర్ణీత ప్రమాణాలు పాటించాలి



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మార్క్‌ఫైడ్ కోనుగోలు కేంద్రలకు తరలించే పోగాకు విషయంలో నిర్ణిత ప్రమాణాలు పాటించాలని, నాణ్యమైన సరుకు తీసుకువస్తే ధర లభిస్తుందని చీరాల సహాయ వ్యవసాయ సంచాలకులు రత్నకుమారి, మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, తహాశీల్దార్ జె.ప్రభాకరావు రైతులకు సూచించారు. మంగళవారం మండలం లోని చిన్నగంజాం ఎ.ఎమ్.సి కేంద్రంలో నిర్వహిస్తున్న పోగాకు కోనుగోలు కేంద్రన్ని చీరాల సహాయ వ్యవ సాయ సంచాలకులు రత్నకుమారి, మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, తహాశీల్దార్ జె.ప్రభాకరావు, మార్క్‌ఫైడ్ ప్రాజెక్ట్ మేనేజర్ సుబ్రహ్మణ్యం సందర్శించి అమ్మకానికి వచ్చిన బేళ్ళను పరిశించి బయ్యర్, రైతులకు పలు సూచనలు చేశారు. కోనుగోలు కేంద్రం ఇంచార్జి, చింత గుంపల కో–అపరేటివ్ బ్యాంకు సిఇఓ చంద్రశేఖర్, రత్నకుమారి, చంద్రశేఖర్, జె.ప్రభాకరావు, సుబ్రహ్మణ్యం, నాగబాబు, రైతులు పాల్గొన్నారు.

## లేఅవుట్ రెగ్యులరైజేషన్‌కు మరో అవకాశం

### జీవో ఎంఎస్ నెంబర్ 134 విడుదల

### మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణయ్య



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలో లే–ఔట్ రెగ్యుల రైజేషన్‌కు ప్రభుత్వం మరో అవ కాశం కల్పించిందని, జీవో ఎంఎస్ నెంబర్ 134 విడుదల చేసిందని, ప్లాట్లను చట్టబద్ధత చేసుకునేందుకు, ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చీమకుర్తి మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణయ్య తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లే–ఔట్ రెగ్యులరైజేషన్ మరియు పీనలైజేషన్‌కు సంబంధించి గతంలో జారీచేసిన జీవో ఎంఎస్ నెంబర్ 10., తేదీ.8/1/2020 ను సవరిస్తూ తాజాగా జీవో ఎంఎస్ నెంబర్ 134, తేది 26/7/25 ను విడుదల చేసిందని, ఈ ఉత్తర్వుల ప్రకారం 2025 జూన్ 30 లోపు, అనధికార లే–ఔట్లలో కొనుగోలు చేసిన ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకోవడానికి మరో అవకాశం కల్పించారని, ప్రభుత్వం పేర్కొన్న విధంగా ఈ ఉత్తర్వులు విడుదలైన తేదీ నుండి 90 రోజుల లోగా అంటే 2025 అక్టోబర్ 24 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని, దరఖాస్తుదారులు పురపాలకశాఖ నిబంధనలకు అనుగుణంగా తమ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకునేందుకు పటిష్టమైన ఆధారాలు సమర్పించాల్సి ఉంటుందని, ఇందుకోసం పురపాలక సంఘం వెబ్ సైట్ లేదా టౌన్ ప్లానింగ్ విభాగాన్ని సంప్రదించవచ్చునని, తమ ప్లాట్లను చట్టబద్ధం చేసుకునేందుకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని మున్సిపల్‌కమిషనర్ రామకృష్ణయ్య తెలిపారు.

## మన్నం దంపతులను ఆశీర్వదించిన డాక్టర్ మద్దాళి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన మద్దిపాడు ఏఎంసి నూతన చైర్ పర్సన్‌గా మన్నం రాజేశ్వరి, ప్రసాద్ ప్రమాణ స్వీకారం అనంతరం ఆయన స్వగృహంలో శ్రీఅభయాంజనేయ స్వామి దేవస్థాన ప్రధాన అర్చకులు డాక్టర్ మద్దాళి మాధవరావు వేదమంత్రాలుతో ఆశీర్వదించి శాలువా పూలమాలతో మన్నం రాజేశ్వరిప్రసాద్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ బాలు కళాసేవ నేషనల్ ఆర్ట్స్ అకాడమీ, శ్రీఅభయసేవ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.మద్దాలి మాధవరావు మాట్లాడుతూ ఏఎంసి నూతన చైర్‌పర్సన్‌గా మన్నం రాజేశ్వరి ప్రసాదు దంపతులకు శ్రీ అభయాంజనేయస్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, ఏఎంసి చైర్ పర్సన్ గా మద్దిపాడు మార్కెట్ కమిటీని జిల్లాలో మొదటి స్థానంలో నిలిపేందుకు మరియు రైతుల సంక్షేమం కోసం బాగా పనిచేసే అందరి మన్ననలు పొందుతూ మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని "డాక్టర్. మద్దాళి" ఆకాంక్షిస్తూ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ భువనగిరి వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న కుట్టుమిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



పొదిలి, మేజర్‌న్యూస్: ప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న కుట్టు మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని నగర పంచాయతీ కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డి కోరారు. మంగళవారం స్థానిక విశ్వనాథపురంలోని కాలేజీ రోడ్డులో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న ఉచితకుట్టు శిక్షణ శిబిరాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఉచితకుట్టు మిషన్‌లో శిక్షణ తీసుకొని మహిళలు ఆర్థికంగా ఎదిగి తమ కాళ్లపై నిలబడాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న కుట్టు మిషన్ ట్రైనర్ వీరిశెట్టి రాజ్యలక్ష్మి, కుట్టు మిషన్‌లో శిక్షణ తీసుకుంటున్న మహిళలు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## ముంపు గ్రామాల సమస్యలను పరిష్కరిస్తాం: మంత్రి గొట్టిపాటి

అద్దంకి, మేజర్‌న్యూస్: కొరిశపాడు మండలంలోని తిమ్మనపాలెం గ్రామంలో కందుల ఓబులరెడ్డి గుండ్లకమ్మ ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విజయ రాణి తో మంత్రి గొట్టిపాటి సమీక్షించారు. పునరావాస కాలనీలలో పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు, మణికేశ్వరం ఎస్సీ కాలనీల నివేశ స్థలాల కేటాయింపు ప్రక్రియ గురించి ఆరా తీశారు. భూములు ఇచ్చిన రైతులకు మార్కెట్ ధర ప్రకారం నష్ట పరిహారం ఇస్తామన్నారు. మణికేశ్వరం,ఎర్రబాలెం,తమ్మవరం, ధేనువకొండ ,కొటికలపూడి పునరావాస కాలనీలలో ప్రభుత్వ భవన సముదాయాల నిర్మాణాల గురించి ఆరా తీశారు. ఇటీవల 13కోట్ల రూపాయలు నిధుల కేటాయింపులు చేశామని పనులు ప్రారంభించాలని యస్.డి.సి ను మంత్రి ఆదేశించారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు ముంపు గ్రామాల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముంపు గ్రామాల నేతలు షేక్ కరిముల్లా, మొరవనేని రాంబాబు, స్థానికులు తదితరులు ఉన్నారు.



## అన్నా క్యాంటీన్‌కు లక్ష విరాళం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్న క్యాంటీన్ ల నిర్వహణకు దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు.భట్టిప్రోలు మండలంలోని ఐలవరం గ్రామానికి చెందిన మాచర్ల శివ భాస్కరరావు కుటుంబీకులు,అన్నా క్యాంటీన్ల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వానికి లక్ష రూపాయలు నగదు చెక్కును ఎమ్మెల్యేకు ఆయన అందించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాచర్ల నాగరాజు,దీపాల శివప్రసాద్, వామనపల్లి కోటేశ్వరరావు పలువురు గ్రామస్తులున్నారు.



## బాలికల పాఠశాలలో జయసింహారెడ్డి జన్మదిన వేడుకలు

కనిగిరి,మేజర్‌న్యూస్: కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తనయుడు ముక్కు జయసింహారెడ్డి జన్మదిన వేడుకలు కనిగిరిలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో టీడీపి నాయకులు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా టీడీపీ శ్రేణులు, నాయకులు విద్యార్థినులతో కేక్ కట్ చేయించి కేకు పంచిపెట్టారు .ఈ సందర్భంగా విద్యార్థినిలతో పరస్పర శుభాకాంక్షలు పంచుకుంటూ, వారి విద్యాభ్యాసానికి స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి ,యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ,పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మనేని వెంకట రెడ్డి ,మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ అహ్మద్ ,మండల టీడీపి అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు ,నాయకులు కె సురేష్ ,జి ఖాదర్ ,జంషీర్ ,రిజ్వాన్ ,జానీ ,రవి పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్ధులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌నగర్‌లో పర్యటించిన మంత్రి గొట్టిపాటి





అద్దంకి, మేజర్‌న్యూస్: స్థానిక సమస్యల పరిష్కారానికి ఆదేశాలు: పట్టణంలోని ఉత్తరఅద్దంకి ఎన్టీఆర్ నగర్లో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మంగళవారం పర్యటించారు.ఈనెల 20వ తేదీ మృతి చెందిన చిన్నచార్లెస్ కుటుంబాన్ని పరామర్శించారు. ఎన్నికల సమయంలో కష్టపడి పని చేసిన యువకుడు అర్థాంతరంగా మృతిచెందడం బాధాకరమన్నారు. కార్యక్రమానికి ముందుగా ప్రాథమిక పాఠశాల వద్ద మధ్యాహ్న భోజనం కోసం సిద్ధమైన విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. మొత్తం 103 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, దాదాపు 90శాతం విద్యార్థులకు తల్లికి వందనం డబ్బులు అందినట్లు ఉపాధ్యాయులు వివరించారు. ఒక కుటుంబ యజమాని ఆధార్ కార్డును పోలీస్ కానిస్టేబుల్ కు లింకు అయినందున ఆ కుటుంబానికి అందలేదని వివరించారు. తక్షణం అందేలా చూసుకోవాలని పురపాలక కమిషనర్ డి రవీంద్రకు సూచించారు. సన్నబియ్యం పంపిణీ జరుగుతున్నందున మధ్యాహ్న భోజనం రుచి ఎలా ఉందని విద్యార్థులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు కాలనీలో పర్యటించే సమయంలో స్థానికులు లేవనెత్తిన అంశాలను పరిశీలించారు. 2009లో నిలిచిన సామాజిక భవనం మరమ్మతులు జరిపించాలని స్థానికులు కోరారు. దివ్యాంగులకు పింఛన్ సదుపాయం తోపాటు కృత్రిమ కాలు ఏర్పాటుకు సహకారం అందిస్తానని చెప్పారు. మంచినీటి సరఫరాకు సంబందించి రెండు ట్యాంక్లు ఏర్పాటు చేయాలని కమిషనర్ కు సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ జీ శ్రీచరణ్, తెదేపా నేతలు,తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం





గిద్దలూరు, మేజర్‌న్యూస్: గత వైసిపి పాలకుల నిర్వాహకంతో రాష్ట్రం అస్తవ్యస్తమైందని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం గిద్దలూరు మండలంలోని అంబవరం, జయరాంపురం వెల్లుపల్లె గ్రామ పంచాయతీలలో పర్యటించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి గ్రామంలోని మహిళలను, అవ్వ తాతలను కలుసుకొని ఆప్యాయంగా పలకరించారు. గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంబవరం, వెల్లుపల్లె గ్రామాలలో రూ.20 లక్షల రూపాయల అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం గ్రామ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 2024 అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేయటమే లక్ష్యంగా పెట్టుకుందని ఇప్పటికే నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో రూ. 50 కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్లు, ఆర్ అండ్ బి రోడ్లు, లింక్ రోడ్లను నిర్మిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు జడ్పీటీసీ సభ్యు లు బుడతా మధుసూదన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, డైరెక్టర్ బద్రి గోపాల్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కంకర వెంకట రెడ్డి, వీర్ల అల్లురయ్య, నారాయణ రెడ్డి, మోడీ కాశయ్య, మల్లెబోయిన గంగాధర్, మోడీ కాశయ్య, రామలింగస్వామి, అనిల్, రామశంకర్ రెడ్డి, మరియు మండలంలోని పలువురు సర్పంచులు, నాయకులు, పాల్గొన్నారు.



## సిఆర్‌జెడ్ నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు : కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల

బాపట్ల మండలం అడవిపాలెం వద్ద సి మౌత్ ప్రాంతంలో తీరప్రాంత నియంత్రణ సి ఆర్ జెడ్ నిబంధనలను ఉల్లంఘించి జరిగిన ఆక్రమణపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి హెచ్చరించారు. ఫిర్యాదుల నేపథ్యంలో మంగళవారం కలెక్టరేట్‌లో సిమౌత్ జాయింట్ యాక్షన్ కమిటీతో సమావేశం నిర్వహించారు. ఇందులో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, ఇన్‌చార్జ్ జాయింట్ కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియ, డీఎస్పీ రామాంజనేయులు, ఎమ్మార్వో సలీమా, రెవెన్యూ, ఫిషరీస్, డ్రైనేజ్, పోలీస్, మైనింగ్, సి ఆర్ జెడ్ తదితర శాఖల అధికారులు, మత్స్యకార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. సి మౌత్‌ను ఎల్-ఆకారంలో పునరుద్ధరించేందుకు అవసరమైన విస్తీర్ణాన్ని గుర్తించేందుకు సంబంధిత శాఖలు సర్వే నిర్వహించి నివేదికను తక్షణమే సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. సి ఆర్ జెడ్ పరిధిని సూచిస్తూ ఏర్పాటుచేసిన జెండాలను తొలగించిన గుర్తు తెలియని వ్యక్తులపై విచారణ జరిపి, అలాగే నిబంధనలు ఉల్లంఘించిన ప్రైవేట్ వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. తీరప్రాంతాల్లో ప్రకృతి సమతుల్యత కు భంగం కలిగించే ఏవైనా అక్రమ నిర్మాణాలపై జిల్లా యంత్రాంగం తీవ్రంగా స్పందిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

## ముక్కు జయసింహారెడ్డి జన్మదిన వేడుకలు



పామూరు,మేజర్ న్యూస్ : జన్మదినం అనేది కేక్ కట్ చేయడానికి కాదు చిన్ని చిరునవ్వు కోసం చేయాల్సిన సేవకు వేదిక కావాలి కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తనయుడు ముక్కు జయసింహరెడ్డి ఆ దిశగా ముందుకు వెళ్తున్నారు అని మండల టీడీపీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తనయుడు ముక్కు జయసిం హారెడ్డి జన్మదినోత్సవాన్ని మంగళవారం పామూరు విరాట్‌నగర్ వద్ద నెల్లూరు రోడ్డుకు ఆనుకుని ఉన్న ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, నోట్‌ప్యాడ్లు పంపిణీ చేశారు .ఈ కార్యక్ర మాన్ని పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు మెంటా నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల టీడీపీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు సయ్యద్ అమీర్ బాబు, సింగిల్ విండో చైర్మన్ ఉప్పల పాటి హరిబాబు, క్లస్టర్ ఇంఛార్జి గుంటుపల్లి శ్రీనివా సులు, ఇర్రి శ్రీనివాసులురెడ్డి, షేక్ నాయబ్ రసూల్, పోకా వినోద్, మండ్ల రమణయ్య, రవీంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## వరల్డ్ రికార్డ్స్‌లో అవార్డు అందుకున్న విశ్వగురువు గంజి




రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణానికి చెందిన ఆంధ్ర బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ గంజి దేవ వరప్రసన్నత బాబు వరల్డ్ రికార్డ్స్ లో విశ్వగురువుగా బిరుదు పొంది అవార్డు అందుకున్నారు. గంజి దేవ వరప్రసాన్నత బాబు విద్యనభ్యసించే నాటి నుండి ఆర్టిస్టుగా ఎదగాలని తలంపు ఉండేది. ఆరోజుల్లో ఫ్లెక్సీలు లేని సమయంలో బ్యానర్లు, బోర్డులపై రంగు రంగుల ఆయిల్ అండ్ వాటర్ పెయింట్స్‌తో తెలుగు, ఇంగ్లీషులో అక్షరాలు గుండ్రంగా వ్రాయటం అలవర్చుకున్నారు. తాను పనిచేస్తున్న బ్యాంకులో కూడా నేమ్ బోర్డులు, బ్యాంకుకు సంబంధించిన అడ్వర్టైజ్మెంట్లు సంబంధించిన బోర్డులు వ్రాస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇదిలా ఉంటే క్రైస్తవ భక్తి గీతాలు నేర్చుకుని అనేక చర్చిలలోను, సభలు, సమావేశాలలో పాటలను పాడుతూ ప్రసన్నత బాబు గాయకుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు. ఆరుమన్యం నేర్చుకుని డిజిటల్ యోగములో క్యాషియో (కీబోర్డ్) ప్లే చేస్తూ పాటలు, పద్యాలు పాడుతూ ఒక మంచి గాయకుడిగా కూడా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నారు. ఇవన్నీ బ్యాంకు ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే సెలవుల సమయములో పూర్తి సమయం కేటాయించి కీబోర్డ్ లో ఆణిముత్యం అనిపించు కున్నారు. కాలానుగుణంగా ప్రశాంత వాతావరణంలో ఆంధ్రాబ్యాంక్ అసిస్టెంట్ బ్యాంక్ మేనేజర్గా రిటైర్డ్ అయ్యారు. ఆ సమయములో క్రీస్తు ప్రభువు పై ఎనలేని ప్రేమ , ఆప్యాయత, దైవ ప్రార్థనలతో మెలుగుతూ దైవభక్తి కలవాడై అందరికీ సహాయ సహకారాలు అందిస్తూ ప్రసన్నత బాబు సతీమణి కమల సహకారంతో ఒక ఆలోచన చేశారు. ప్రింటింగ్ ప్రెస్ లో చేతిరాత బైబిల్( పరిశుద్ధ గ్రంథాన్ని) ప్రచురించారు. ఇది గుర్తించిన వరల్డ్ రికార్డ్స్ వారు గంజి దేవ వరసన్నత బాబుకి విశ్వగురువుగా బిరుదునిచ్చి ఘనంగా సన్మానించి అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పట్టణ పురప్రముఖులు, శ్రేయోభిలాషులు బంధుమిత్రులు అభినందనలు తెలిపారు.

# బాపట్ల ప్రగతికి చొరవ చూపాలి

## సిఎస్‌ను కలిసి వివరించిన ఎమ్మెల్యే నరేంద్రవర్మ






**సూర్యప్రతినిధి, బాపట్ల**

బాపట్ల ప్రాంతంలో ఎకో టూరిజం అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి విజయానంద్‌ను కలసి విన్నవించినట్లు బాపట్ల ఎమ్మెల్యే నరేంద్రవర్మ తెలిపారు. బాపట్ల పర్యటనకు వచ్చిన విజయానంద్‌ను ఎమ్మెల్యే నరేంద్రవర్మ బాపట్ల కలెక్టరేట్‌లో కలుసుకున్నారు. వివిధ అంశాలపై సిఎస్‌తో చర్చించారు. బాపట్ల ప్రగతికి తీసుకోవాల్సిన అంశాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా బాపట్ల అభివృద్ధి ప్రణాళికకు సంబంధించి ఆయనకు వినతి పత్రాన్ని అందజేశారు. వ్యవసాయ రంగంలో ఎత్తిపోతల పథకాల ఆవశ్యకతను సీఎస్‌కు వివరించినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని పలుచోట్ల ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు విషయాన్ని సిఎస్‌తో చర్చించినట్లు తెలిపారు. పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న బాపట్ల సూర్యలంకను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు అవసరమైన సహకారాన్ని అందజేయాలని సిఎస్‌ను కోరినట్లు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ విలేకరులకు తెలిపారు. పాండురంగపురం నుండి ఓడరేవు వరకు అభివృద్ధి చెందే అవకాశాలపై ప్రధాన దృష్టి సారించాలని కోరినట్లు నరేంద్ర వర్మ తెలిపారు. ఇదే సందర్భంలో ఎత్తిపోతల పథకాలకు అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్ల విషయంలో స్పందించా లని కోరారు. వ్యవసాయ రంగంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా అవసరమైన సహకారాన్ని అందించాలని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ కోరారు. అటవీ శాఖ సంరక్షణలో ఉన్న భూమిని పర్యాటక శాఖకు కేటాయించాలని కోరారు. దీనివల్ల బాపట్ల సూర్యలంక పర్యాటక కేంద్రం అద్భుతంగా ఆవిష్కృతమయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే సూర్యలంక అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున స్పందించిందని తెలిపారు. 97 కోట్ల రూపాయల మేర ఈ ప్రాంత అభివృద్ధికి కేటాయించినట్లు వెల్లడించారు. సూర్యలంక తీరం మరింత అభివృద్ధి చెందే పుష్కలమైన అవకాశాలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని ఈ తీరాన్ని ఒక అద్భుతమైన మణిహారంగా తీర్చిదిద్దవచ్చని అన్నారు. తాను చేసిన ప్రతిపాదనలపై సిఎస్ విజయానంద్ సానుకూలంగా స్పందించారని అన్నారు. భవిష్యత్తులో తన ప్రతిపాదనలు అన్ని అమలు జరిగే అవకాశం ఉందని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# సొసైటీ అభివృద్ధికి పాటుపడతా: సొసైటీ అధ్యక్షులు బ్రహ్మానందస్వామి



పంగులూరు, మేజర్‌న్యూస్: సొసైటీ అభివృద్ధి చేస్తూ రైతులకు సకాలంలో రుణాలు అందించి పాటుపడతానని జాగర్లమూడి వారి పాలెం సహ కార వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు బ్రహ్మానంద స్వామి అన్నారు. జాగర్లమూడి వారి పాలెం సొసైటీ పాలకవర్గ అధ్యక్షునిగా మంగళ వారం ఉదయం అల్లంనేని బ్రహ్మానంద స్వామి ప్రమాణస్వీకారం అన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మానందస్వామి మాట్లాడుతూ గతంలో జరిగిన అవినీతిని వెలికి తీస్తానని, రైతులందరికీ న్యాయం జరిగేటట్లు చేస్తానని అన్నారు. సొసైటీలో గతంలో సుమారు రెండు కోట్ల రూపాయలకు పైగా అవినీతి జరిగిందని, దీనివలన రైతులకు సకాలంలో పంట రుణాలు ఇవ్వలేదని, దీనివలన రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని చెప్పారు. పంచాయతీలో జరి గిన అవినీతిపై 51 ఎంక్వయిరీ చేయించి అవినీతిని వెలికి తీసి, సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని రైతులకు న్యాయం చేస్తానని చెప్పారు. ఈ సొసైటీ పరిధిలో ముప్పవరం, జాగర్లమూడివారిపాలెం, రేణింగవరం, కస్యాపురం గ్రామాలు ఉన్నాయని, ఈ గ్రామాల రైతాంగ పంటలను నిల్వ చేసుకునేందుకు గోడౌన్ అవసరం ఉందన్నారు. ఈ విషయమై మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో ఇప్పటికీ మాట్లా డానని, అందుకు ఆయన అనుమతించారని, త్వరలోనే గోడౌన్ నిర్మాణం చేపడతామని బ్రహ్మా నందస్వామి చెప్పారు. తనకు ఎంతో విలువైన బాధ్యతను ఇచ్చి, రైతులకు సేవ చేసే అవకాశం కల్పించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు, తెలుగుదేశం పార్టీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన అధ్యక్షులుగా ప్రమాణం చేశారు. ఆయనతోపాటు సభ్యులుగా దూళ్ళిపాళ్ళ ప్రసన్నాంజనేయులు, మట్టకొయ్య బ్రహ్మయ్యలు ప్రమాణ స్వీకారం చేశారు. అంతకుముందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ మండలఅధ్యక్షులు రావూరి రమేష్ బాబు, సీనియర్‌నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, తాటిచిన సుబ్బారావు, కర్రీ వెంకట సుబ్బారావు, గుర్రం ఆదిశేఖర్, గరిమిడి జగన్మోహనరావు, కుక్కపల్లి ఆంజనేయులు, అమర్తపూడి ఏసోబు, ఉన్నం రవి, బోరెడ్డి ఓబుల్ రెడ్డి, వలపర్ల సుబ్బారావు, సొసైటీ సీఈవో మోహన్ కృష్ణ తదితరులు పాల్గొని ప్రసంగించారు.



# రాష్ట్ర అధ్యక్షులు జిల్లా పర్యటన విజయవంతం చేయాలి: జెవి నారాయణ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు అసెంబ్లీ గిద్దలూరు పట్టణంలో జిల్లా జనరల్ సెక్రటరీ జెవి నారాయణ ఆధ్వర్యంలో ఆగస్టు నెల 7వ తేదీన రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ జిల్లా పర్యటనకు వస్తున్న సంధర్భంగా కార్యాచరణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పర్యటన కు నాయకులు కార్యకర్తలు అందరూ తప్పకుండా హాజరై ఈ కార్యక్రమం విజయ వంతం చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్, భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి అహల్య, షేక్ ఖాదర్ వలీ షఫీ, వీర చక్రం, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పురపు నాగేశ్వర రావు, ప్రవీణ్ గౌడ్, సంతోష్ కుమార్, పీరయ్య, శివపురం రవికుమార్, రాచర్ల కాసులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు చేపట్టాలి

## డ్రైనేజీల నిర్మాణానికి 150 కోట్లు నిధులు మంజూరు

## మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య



దర్శి,మేజర్‌న్యూస్:నగర పంచాయతీలో సీజన్‌వ్యాధులు రాకుండా ముందు చర్యలు చేపట్టాలని చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అధికారులు ఆదేశిం చారు. దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశం మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు వర్షాలు పడుతుండటంతో ఇప్పుడు వచ్చే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి అని అంటువ్యాధులు, విష జ్వరాలు ప్రభలకుండ తగు చర్యలు తీసుకోవాలని ప్రతి వార్డులలో మురుగునీరు లేకుండా చూడాలని బ్లీచింగ్‌ను చల్లాలని ఆయన తెలిపారు.అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన డ్రైన్స్ నిర్మించేందుకు ఉడ నుంచి 150 కోట్లు మంజూరైనట్టు అవసరమైన ట్రైన్స్ నిర్మించే విధంగా చర్యలు తీసుకునే విధంగా కౌన్సిల్ ఆమోదించింది. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వరరావు, వార్డుకౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.


# టిడిపి కార్యాలయంలో జయసింహారెడ్డి జన్మదిన వేడుకలు



సిఎస్ పురం, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తనయుడు యువనేత ముక్కు జయసింహారెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు(వెంగయ్య)అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులూ అభిమానుల హర్షధ్వానాల మధ్య సీనియర్ నాయకులు కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తినిపించుకుని పలువురికి పంచిపెట్టారు.ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ ఎన్నికల సందర్భంగా కనిగిరి నియోజకవర్గ పరిధిలో విస్తృతంగా పర్యటించి టిడిపి గెలుపుకు మెజారిటీ సాధించి టిడిపి కార్యకర్తలకు నాయకులకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్న యువనేత ముక్కు జయసింహారెడ్డికి మండల టిడిపి తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు రానున్న రోజుల్లో సమాజ, ప్రజాసేవలో మరింత రాణించాలని భగవంతుని కోరుకుంటున్నట్లు నాయకులు అన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, యన్.సి.మాలకొండయ్య, పిఏసియస్ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, ఏ.రామకృష్ణంరాజు, పోకలమాల్యాద్రి, బత్తులవెంకటాద్రి, కె.వెంకటకొండయ్య, బండారు వెంకటరామయ్య, మోహనరావు, ఖాజావలి, కోటిరెడ్డి, నాగరాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

## రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కె.విజయానంద్



సూర్య ప్రతినిధి బాపట్ల:

విద్యుత్ సరఫరాలో ప్రజలకు ఎటువంటి అంతరాయం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ విద్యుత్ శాఖ అధికారులకు పలు సూచన చేశారు. బాపట్ల జిల్లాలో ఆర్ డి ఎస్ ఎస్ పథకం కింద నూతనంగా ఏర్పాటు చేసిన ఫీడర్లు, బ్రేకర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మంగళవారం క్షేత్రస్థాయిలో నిర్వహణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత సూర్యలంక రోడ్ లోని 33/11 కె.వి బాపట్ల టౌన్ -1 విద్యుత్ ఉప కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.స్మార్ట్ మీటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, మైక్రో కంట్రోలర్ల పనుల పురోగతిపై ఆయన విద్యుత్ శాఖ అధికారులను ఆరా తీశారు. ఉపకేంద్రం నిర్వహణపై పలు సూచనలు చేశారు, పాతబడిన ఇనుప స్తంభాలకు రంగులు వేయాలని సూచించారు.ఈ ఉప కేంద్రం నుండి బాపట్లలోని పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా సమయంలో విద్యుత్ ఉపయోగం ఎక్కువ అవ్వటం వలన పటేల్ నగర్ ఫీడర్ లో 180 కేవీ లోడ్ పెరిగి విద్యుత్ అంతరాయం ఏర్పడుతున్నందున ఆ లోడ్ ను నియంత్రించుటకు పటేల్ నగర్, శృంగారపురం లలో విసిబి బ్రేకర్లను ఏర్పాటు చేయడమైనదని తెలిపారు.ఈ పనులను పూర్తి చేయుటకు 20 లక్షల 10 వేల రూపాయలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. దీనిలో భాగంగా 1.5 కిలోమీటర్ల విద్యుత్ లైన్ లను ఏర్పాటు చేయడమైనదని అన్నారు. ఈ విధంగా చేయడం వలన ఒకే విద్యుత్ లైన్ పైన పడే భారాన్ని నియంత్రించడం జరిగిందని, దీనివలన విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా ఉంటుందని ఆయన తెలిపారు. తదుపరి వేటపాలెం మండలంలోని చల్లారెడ్డిపాలెం మీదుగా జెసాయి పేట నుండి రామన్నపేట వరకు 33 కెవి ఫీడర్ పనులను క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. పనుల పురోగతిపై విద్యుత్ శాఖ అధికారులను ఆయన ఆరా తీశారు. కొత్తగా ఏర్పాటు చేసిన 6.5 కిలోమీటర్ల ఫీడర్ పనులకు గాను 75 లక్షలు ఖర్చు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయనంద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, ఏపీ సీపీడీసీఎల్ సిఎండి పి.పుల్లారెడ్డి, జిల్లా ఏపీఎస్పీడీసీఎల్ ఎస్పీ ఆంజనేయులు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, చీరాల రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్, విద్యుత్ శాఖ ఈఈ లు, డీఈ లు, ఎఈ లు తదితరులు పాల్గొన్నారు.








# డిసెంబర్‌లోగా ఒంగోలు రూపురేఖలను మారుస్తాం

**మొదటి పేజీ తరువాయి** టిడిపి, జనసేన, వైసిపి కార్పొరేటర్లు, మున్సిపల్ అధికార, సిబ్బంది హాజరయ్యారు. అజెండాలో 124 అంశాలు ఉండగా వాటిలో 7 అంశాలను రద్దు పరిచారు. మిగిలిన 117 అంశాలు సభ్యుల అంగీకారంతో ఆమోదింపజేశారు. కౌన్సిల్‌లో కొన్ని అంశాలపై చర్చ జరిగింది. ప్రధానంగా అమృత పథకం క్రింద నిధులు విషయంపై ఎన్టీఆర్ కళాక్షేత్రం లీజు విషయంపై విపక్ష కార్పొరేటర్లు అడిగిన ప్రశలకు దామచర్ల నేరుగా సమాధానం చెప్పారు. అమృత పథకం కింద నాడు, నేడు నిధులు కేటాయింపు విషయాన్ని వివరించారు. ఎన్టీఆర్ కళాక్షేత్రం వైసిపి పాలనలో భ్రష్టుపటింది. అనుభవం ఉన్న వ్యక్తులకు ఇస్తే బాగుంటుందని భావించి కార్తీక్, శంకర్ అనే వ్యక్తులకు ఇచ్చినట్లు తెలిపారు. శంకర్ అనే వ్యక్తి 2014 -19లో కళాక్షేత్రాన్ని సొంత ఖర్చులతో నడిపిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. గత బిల్లులు కూడా ఆయనకు ఇవ్వలేని పరిస్థితి ఉందని తెలిపారు.

**పార్కుల్లో మౌలిక వసతులు కల్పించాలి**

ఒంగోలు నగరంలో ఉన్న అన్నీ పార్కుల్లో మౌలిక వసతులు కల్పించాలని సభ్యులు అడిగిన ప్రశ్నకు శాసన సభ్యులు దామచర్ల స్పందించారు. ప్రతీ ఒక్క పార్కుల్లో ఆహ్లాదరకరమైన వాతావరణం ఉండేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రతీ పార్కులు మరుగు దొడ్లు తప్పని సరిగా ఉండాలే చూడాలి. వాకింగ్ ట్యాక్ పరిశుభ్రంగా ఉండాలి, పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా లేకుండా చూసుకోవాలని సూచించారు.

**ఒంగోలు రూపురేఖలు మార్చేస్తాం**

ఏడాది డిసెంబర్ నాటికి ఒంగోలుకు కొత్త రూపురేఖలు మార్చేస్తామని శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ ధీమాను వ్యక్తం చేశారు. గత పాలకుల తప్పి దాల వలన ఇప్పుడు అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆరోపించారు. ఒంగోలులో ఇంకా మెరుగైన పారిశుద్ధ్యం అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. గతంలో 150 మంది కార్మికులు నెల నెల జీతాలు తీసుకున్నారే తప్పా వారు ఎక్కడ పని చేసిన దాఖ లాలు లేవు. అలాంటి వాటిని మొత్తం సక్రమైన మార్గంలో పెట్టేందుకు కసరత్తు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

**వ్యాపారుల అంగీకారంతోనే ట్రంక్ రోడ్డు విస్తరణ**

వ్యాపారుల అంగీకారంతోనే ట్రంక్ రోడ్డు విస్తరణ పనులకు శ్రీకారం చుట్టినట్లు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ తెలిపారు. వైసిపి సభ్యులు ఈ విషయంపై కౌన్సిల్‌లో అభ్యతరం వ్యక్తం చేశారు. రోడ్డు విస్తరణలో నష్టపోతున్న వ్యాపారులను ఎలా ఆదుకుంటారో చెప్పాలని వివరణ అడిగారు. అనంతరం మేయర్‌కు వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ 4సార్లు ట్రంక్ రోడ్డు వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించాం. వారి అభ్యంతరాలు, డిమాండ్లను పరిశీలనలోకి తీసుకున్నాం, రోడ్డు విస్తరణలో షాపులు కోల్పోతున్న యజమాలకు ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో రోడ్డు విస్తరణకు 70 శాతం వ్యాపారస్తులు పూర్తి అంగీకారం తెలిపారు. చిత్తశుద్ధితో పని చేస్తాం, ప్రతీ ఒక్క వ్యాపారస్తుడిని ఆదుకుంటామని దామచర్ల హామీ ఇచ్చారు.

**ట్రాఫిక్‌కి అంతరాయం లేకుండా విగ్రహాలు పెడతాం**

ట్రాఫిక్‌కు అంతరాయంగా ఉన్నందునే మహా నేతలు పివీ నరసింహారావు, కొణిజేటి రోశయ్య విగ్రహాలను వేరే చోట పెట్టే ప్రయత్నాలు చేస్తున్నట్లు శాసన సభ్యులు దామచర్ల తెలిపారు. నాడు నాయకులు ఓట్ల కోసమే ఇష్టమొచ్చిట్లు అడ్డదిడ్డంగా విగ్రహాలు పెట్టారని ఆరోపించారు. మహా నేతలను ఎప్పటికి గౌరవంగానే చూస్తామని, ట్రాఫిక్‌కి అంతరాయం లేకుండా విగ్రహాలను ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. విగ్రహాల ఏర్పాటు ఖర్చు కూడా ఒఎంసినే బరాయిస్తామని తెలిపారు.

**చిల్లర రాజకీయాలు మానుకోండి**

ఇటీవల హరిహర వీరమల్లు సినిమా విడుదల సందర్భంగా చర్చి సెంటర్‌లో నెలకొల్పిన ప్లెక్సీల తొలగింపు విషయం నాకు తెలియదు. దాన్ని రాజకీయం చేసి నాపై బురద జల్లే ప్రయత్నాలు చేయడం సమజసం కాదు. సోషల్ మీడియాలో చూసి మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ చేసి విషయం తెలుసుకున్నట్లు తెలిపారు. చిల్లర రాజకీయాలు మానుకోవాలని సూచించారు.

**కూటమిని కలుపుకొని పోతున్నాం**

కూటమికి కట్టుబడి పరిపాలన సాగిస్తున్నట్లు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ మరో సారి స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా ఒంగోలు నగరంలో అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు తెలిపారు. జనసేన కార్పొరేటర్ మలగా రమేష్ అడిగిన ప్రశ్నలకు దామచర్ల ధీటుగా సమాధానం చెప్పారు. జనసేన జిల్లా అధ్యక్షులుతో సమన్వయం చేసుకుంటూనే ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఏదైనా ఉంటే మీ జిల్లా అధ్యక్షునితో మాట్లాడుకోవాలని, లేదా రాష్ట్ర పార్టీ కార్యాలయం నుండి లెటర్ తెచ్చుకోవాలని మలగాకు సూచించారు. జనసేన, బిజెపి నేతలతోనే కలిసి ప్రయాణం చేస్తున్నట్లు ఎమ్మెల్యే దామచర్ల మరో సారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి మేయర్లు వేమూరి బుజ్జి, వెలనాటి మాధవరావు, నగర కమిషనర్ వెంకటేశ్వరరావు, టిడిపి, జనసేన, వైసిపి కార్పొరేటర్లు, మున్సిపల్ అన్నీ విభాగాల అధికారులు పాల్గొన్నారు.






# పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై శ్రద్ధ



**మొదటి పేజీ తరువాయి** జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను మంత్రి సమీక్షించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని మంత్రి చేశారు. పోటీ తత్వంతో కూడిన నాణ్యమైన విద్యను అందించేలా, మంచి వాతావరణం ఉండేలా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పిస్తున్నామని వెల్లడించారు. దూర ప్రాంత విద్యార్థులు డ్రాప్‌అవుట్స్ కాకుండా సైకిళ్లను అందిస్తున్నామని తెలిపారు. పేరెంట్స్, టీచర్స్ కమిటీ కూడా పాఠశాల పరిస్థితులను ఎప్పటి కప్పుడు గమనిస్తుండాలని కోరారు. అదే విధంగా గ్రామ పెద్దలు కూడా అప్పుడప్పుడూ పాఠశాలలకు వచ్చి మధ్యాహ్న భోజనం చేయాలని సూచించారు. పి4 పథకం ద్వారా సమాజంలో సమూల మార్పులు వస్తాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను అందించిన కె.సి.పుల్లయ్య ఫౌండేషన్ నిర్వాహకులను, అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులను మంత్రి అభినందించారు.

**ముంపు గ్రామాల సమస్యలను పరిష్కరిస్తాం**

గుండ్లకమ్మ ప్రాజెక్టు ముంపు గ్రామాలపై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విజయరాణితో కలిసి కొరిశపాడు మండలంలోని తిమ్మనపాలెం గ్రామంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమీక్ష నిర్వహించారు. పునరావాస కాలనీలలో పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మణికేశ్వరం ఎస్సీ కాలనీల నివేశ స్థలాల కేటాయింపు ప్రక్రియ గురించి ఆరా తీశారు. భూములు ఇచ్చిన రైతులకు మార్కెట్ ధర ప్రకారం నష్ట పరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇటీవల రూ.13కోట్ల నిధులు మంజూరు చేసిన విషయాన్ని కేటాయింపులు చేశామని పనులు ప్రారంభించాలని ఎస్.డి.సిను ఆదేశించారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు ముంపు గ్రామాల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు.

# గెలుపే లక్ష్యం కావాలి

**మొదటి పేజీ తరువాయి** మంత్రి స్వామి మాట్లాడుతూ సుమారు 14 ఏళ్ల తర్వాత జరుగుతున్న ఈ ఎన్నికలను ప్రతిష్టా త్మకంగా తీసుకోవాలన్నారు. ఏడాదిలోనే నియోజకవర్గం లో ప్రత్యేకించి కొండపి గ్రామంలో కోట్లాది రూపాయల విలువైన అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసామన్నారు. నేటి నుంచి ఎన్నికల రిజల్ట్ వరకు టీడీపీ నేతలు బీజేపీ, జనసేన నాయకులు ఈ ఎన్నికలపై దృష్టి సారించాలన్నారు. కొండపి ఎన్నికల్లో అందరూ ఐకమత్యంగా పనిచేసి కూటమి అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి స్వామి తెలియజేశారు.

# గిద్దలూరులో జిల్లా కలెక్టర్ పర్యటన




గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సరియా మంగళవారం గిద్దలూరులో పర్యటించారు పీపుల్ పార్ట్నర్స్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని శ్రీసీతారామ కళ్యాణ మండపంలో సంబంధిత మండల అధికారులు, సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమంలో భాగంగా పీపుల్ పార్ట్నర్స్ కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు రూపకల్పన చేసినట్లుగా కలెక్టర్ తమిమ్ అన్సారియా, ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి తెలిపారు. తమ ప్రాంతంలో పదివేలకు పైగా బంగారు కుటుంబాలను తమ నియోజకవర్గంలో గుర్తించినట్లుగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి అన్నారు. అట్టడుగు వర్గాలకు చెందిన వారిని దత్తత తీసుకొని సామాజిక, ఆర్థిక, విద్యా, రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత పై స్థాయిలో ఉన్నవారికి ఎంతైనా అవసరం ఉందని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి అన్నారు. రాబోవు రోజుల్లో రాష్ట్రంలో ఎవరు పేదవారు ఉండకూడదనే ఆలోచనలతో సీఎం చంద్రబాబు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు కలెక్టర్,ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'సుపరిపాలన తొలిఅడుగు'లో టిడిపి నేతలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు రాష్ట్రాభివృద్ధి రాష్ట్రప్రగతికి నిదర్శనమని మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, పలువురు నాయకులు అన్నారు. టిడిపి అధిష్ఠానం పిలుపు ఎమ్మెల్యే ఉగ్రనరసిం హారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మండ లంలో చింతపూడు పంచాయతీ పరిధిలో టిడిపి సీనియర్ నాయకుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త, జివిఆర్ ట్రస్టు నిర్వాహకులు గుంటిమడుగు శ్రీనివాసవర్మ అధ్వర్యంలో జరిగిన సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా పంచాయతీ పరిధిలో ఇంటింటికి తిరిగి కూటమి సంక్షేమ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిపాలనలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు రాష్ట్రాభివృద్ధి ఎన్నికల హామీలు అమలును ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ రంగాన్ని అభివృద్ధి పనులకు సమన్యాయం చేస్తూ అవినీతి రహిత సుపరిపాలన అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదని అందుకు నిదర్శనం పింఛన్లు పెంపు,ఉచిత ఇసుక, మెగా డియస్సీ,ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికివందనం, తదితర పథకాలు అమలు అదేవిధంగా మహిళలకు ఉచితం బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ, మహిళాశక్తి ఇతర పథకాలను త్వరలో అమలు చేస్తున్నట్లు రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్న కూటమి ప్రభుత్వ సుపరిపాలన దేశానికి ఆదర్శంగా నిలిచినట్లు నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మనబోయిన వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, యన్.సి.మాలకొండయ్య, ఏ.రామకృష్ణంరాజు, గుంటిమడుగు శ్రీనివాస వర్మ, కామనబోయిన వెంకటస్వామి(సర్పంచ్), బత్తుల వెంకటాద్రి, పోకల మాల్యాద్రి, పి.గురుకృష్ణ, చంద్రశేఖర్, చావా సుబ్బయ్య, బోయిన మాలకొం డయ్య, కె.వెంకటకొండయ్య, బండారు వెంకటరా మయ్య, షేక్ రజ్జాబ్, వి.వెంకటనారా యణ, పి.గురువులు, ఓం శివయ్య, జి.శ్రీనివాసరాజు, కోటగిరి ప్రసాద్, ఆర్.వెంకటేశ్వర్లు, నాగరాజు, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.




## చిన్నకళ్ళగుంట, తాటాకులపాలెం గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'

కొండేపి, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్నకళ్ళగుంట, తాటాకుల పాలెం గ్రామాలలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి, మాల్యాద్రి ఆద్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా పంట సాగు చెయు రైతులు అందరూ తప్పకుండా ఇబిపంట నమోదు చేయించుకోవాలని తెలియజేశారు. అదే విధంగా ప్రధానమంత్రి ఫసల్ పంటల భీమా పథకం కింద రైతులు ప్రీమియం చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 31వ తేది చివరి తేదీగా రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఇఓ కుమార్, విహెచ్‌ఎ పండు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పంట బీమాతో రైతుకు ధీమా



తాళ్లూరు, మేజర్ న్యూస్: కంది, సజ్జ, మిరప, మినుము, నువ్వు పంటలకు ఈ నెల 31వ తేదీతో ముగియ నున్న పంటల భీమా చెల్లింపు గడువు భారత ప్రభుత్వ ఆదే శాల మెరకు పంటల భీమా పథకాన్ని అందరికి అవసరం మేరకు వర్తింపజేయడం జరుగుతుందని మండల వ్యవసాయధికారి బి.ప్రసాదరావు తెలిపారు. మండలంలోని రెడ్డిన గర్, వెలుగువారిపాలెం, బొద్దికూరపాడు గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు బీమా వివరాలు తెలిపారు. కందికి వివరాలు రూ.430లు, సజ్జ రూ.156లు, మిరపలు రూ.4500లు, మినులుకు రూ.2005లు, నువ్వులు రూ.180లుగా ఉం దని, ఈ పంటలకు ప్రీమియం చెల్లింపు గడువు ఈ నెల 31లో ముందుగానే పంట బీమా చేయించుకోవాలని ఆయన రైతులని కోరారు కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బందికి ఘన సన్మానం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండ లంలోని చాగొల్లు గ్రామ సచివాలయంలో గత 5 ఏళ్లుగా గ్రామానికి సేవలు అందించి బదిలీపై వెళ్తున్న స చివాలయ సిబ్బందికి చాగొల్లు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. సచివాలయంలో ప్రజలకు అందించిన సేవలకు గుర్తింపుగా పార్టీ నాయకులు వారిని పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ గతంలో సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు ఏ విధంగా సేవలు అందించారో అలాగే వారిని ఆదర్శంగా తీసుకొని నూతన సిబ్బంది కూడా ప్రజలకు సేవలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసులు, ఉలవపాడు హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు వర్ధినేని శ్రీనివాసులు, పార్టీ సీనియర్ నాయకులు కడియాల సుబ్బారావు, రావిపాటి మహేష్, వల్లూరి వెంకటరమణయ్య, కారసాల శ్రీనివా సులు, వల్లూరి కొండప నాయుడు, కారసాల అంకమ నాయుడు, జనసేన నాయకులు ఉయ్యాల బాలచంద్ర, సచివాలయ సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆహ్వానం

### ఎముకలు కీళ్ల ఆయుర్వేద డాక్టర్ బాలయ్య యాదవ్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ ప్రజలందరికీ పేరుపేరునా ప్రతి ఒక్కరికి ఆగస్టు 4వ తేదిన గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆశీస్సులతో గిద్దలూరు మార్కెట్ యార్డ్ ఆవరణలో చైర్మన్‌గా నేను, మార్కెట్ యార్డ్ డైరెక్టర్స్ అందరు ప్రమాణ స్వీకారం చేయబోతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి మినిస్టర్ ఆనం రామనారాయణ రెడ్డి, డోలా బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవి, ప్రకాశం జిల్లా శాసనసభ్యులు అందరూ పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో మీరందరూ పాల్గొని మీ అందరి ఆశీస్సులు తెలియజేయాలని కోరుకుంటూ ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.



## అంగన్వాడీ కేంద్రాలు బలోపేతానికి కృషి చేయండి

### - ఐసిడిఎస్ సూపర్వైజర్ సావిత్రి

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: అంగన్వాడీ కేంద్రాలు అభ్యున్నతకు మరింతగా కృషి చేయాలని సంతనూతలపాడు మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ డి.సావిత్రి పిలుపునిచ్చారు. సంతనూతలపాడు అంబేద్కర్ నగర్లో గల ఒకటవ అంగన్వాడి సెంటర్ నందు మంగళవారం జరిగిన సంతనూతల పాడు సెక్టార్ పరిధిలోని అంగన్వాడి కార్యకర్తల సమీక్షా సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాల్లో రికార్డులను అప్డేట్‌గా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలన్నారు. ఎటువంటి సమాచారం లేకుండా అంగన్వాడి కేంద్రలకు సిబ్బంది గైర్హాజరైతే చర్యలు తప్పవన్నారు. సంతనూతలపాడు ఒకటవ సెక్టార్ పరిధిలో గుడిపాడు, మైనంపాడు, రుద్రవరం, లక్ష్మీపురం, ఏండ్లూర్, గురువారెడ్డి పాలెం గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఘనంగా బిపటి ఆవిర్భావ దినోత్సవం

బాపట్ల మేజర్, మేజర్‌న్యూస్: బహుజన టీచర్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం బాపట్ల జిల్లా అధ్యక్షులు, బత్తుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. 2001 జూలె 29వ తేదిన 25 క్రితం అసోసియేషన్ స్థాపించబడిందన్నారు. బహుజన టీచర్ల అభివృద్ధి కొరకు క్యాటగిరి ప్రకారం ప్రమోషన్లు జరిగేటట్లు రోస్టర్ సిస్టమ్ పాటించునట్లు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ టీచర్ల సమస్యలు పరిష్కార దిశగా అసోసియేషన్ పనిచేస్తుందని వెల్లడించారు. కార్యక్రమంలో అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కార్యదర్శి గడ్డం ఏలియా, గవిని గోపాలకృష్ణ, జీవన్ పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి పౌష్టికాహారం తీసుకోవాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: మనిషి ఆరోగ్యంగా జీవించాలంటే మంచి పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ యామిని ప్రియాంక సూచించారు. మంగళవారం స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో న్యూట్రిషన్ విత్ గ్రాండ్ పేరెంట్స్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ వివిధ రకాల ఆహార పదార్థాలను పరిశీలించారు అనంతరం డాక్టర్ యామిని మాట్లాడుతూ పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవడం వల్ల ఎలాంటి వ్యాధుల బారిన పడ కుండా తమ ఆరోగ్యం కాపాడుకోవచ్చు అన్నారు. అలాగే పౌష్టికాహారం తీసుకోవడం వల్ల శారీరకంగా మానసికంగా మంచి ఆరోగ్యంగా ఉంటామని విద్యార్థులకు సూచించారు. ప్రీ ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్ లక్ష్మీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బయట దొరికే ఆహార పదార్థాలు తీసుకొని ఆరోగ్యాలు పాడు చేసుకోకుండా ఇంటిలో తయారు చేయించుకున్న తినడం ఆరోగ్యానికి ఎంతో మంచిది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం మురళీ కృష్ణ, ఆర్. ఐ రాజేష్ ప్రిన్సిపాల్ రామాంజనేయులు, ప్రీ ప్రైమరీ విభాగ అధిపతి గిరిజాలక్ష్మి, ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రాండ్ పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## మూలనపడ్డ చెత్త సేకరణ వాహనాలు

### - పట్టించుకోని పంచాయతీ అధికారులు




బొద్దికూరపాడు, మేజర్ న్యూస్: మండలంలోని బొద్దికూర పాడు గ్రామంలో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ పేరుతో తడి చెత్త, పొడి చెత్త సేకరి ంచే వాహనము గ్రామ సచివాల యం వద్ద గత మూడేళ్లుగా నిరుప యోగంగా మూలన పడి ప్రజా ధనము వృధా కావడానికి అద్దం పడుతుంది. గత ప్రభుత్వ హయాములో బొద్దికూరపాడు గ్రామపంచా యతీలో చెత్తను సేకరించి ఊరికి దూరంగా పడవేసే వాహనాన్ని సుమారు ఐదు లక్షల రూపాయల విలువ చేసే క్లీన్ ఆంధ్రప్రదేశ్ వాహనాన్ని రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసింది. క్లీన్ ఆంధ్రప్రదేశ్ వాహనమును పట్టుమని పది రోజులు కూడా ఉపయోగించకుండానే గ్రామ సచివాలయం వద్ద మూలకు చేరింది. సదరు వాహనమును రక్షణ లేకుండా పడవేయడంతో ధ్వంసం కాబడి యంత్ర సామాగ్రి ఉన్నదో లేదో కూడా తెలియని పరిస్థితిలో ఉంది. వాహనమును రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకొని వినియోగంలోనికి తేవటం కానీ, వాహనమును అమ్మి ప్రజాధనమును ఖజానాకు జమ చేసుకో వటం కానీ చేస్తే బాగుంటుందని గ్రామ ప్రజలు, అధికారులను కోరుతున్నారు.




## 'సుపరిపాలనలో తొలి అడుగు'లో ఎరిక్షన్‌బాబు

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలం సుంకేసుల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను యర్రగొం డపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## శ్రీ కంచి కామాక్షమ్మ వారి శ్రావణమాస పూజలు





భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో శ్రావణమాసం 5వ రోజు మంగళవారం ఆలపాటి సురేంద్ర-ఉషారాణి దంపతుల గృహంలోశుక్రవారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూర్లె అరుణ కుమారి ఆధ్వర్యంలో కంచి కామాక్షమ్మ అర్చన మరియు మూక పంచశతి నందలి పాదారవింద శతకం పారాయణ ఈ సందర్భంగా అరుణ కుమారి మాట్లాడుతూ అద్వైత మత సిద్ధాంతాన్ని భారత దేశమంతా సంచరించి విశేషంగా వ్యాప్తి చేసిన అపర శంకరులు జగద్గురువు ఆది శంకరాచార్యులు. వారు నాలుగు మూలల నాలుగు శక్తి పీఠాలను స్థాపించారు. వాటితో పాటు శంకరులు తమిళనాడులోని సుప్రసిద్ధ క్షేత్రం కాంచీపురంలో శంకర పీఠాన్ని స్థాపించారు. అదే కంచి కామకోటి పీఠముగా విశ్వవిఖ్యాతి చెందినది. ఎందరో పీఠాధిపతులు ధర్మ సంరక్షణ కోసం పాటుపడుతున్నారు. ఈ కార్యక్రమంలో మాటూరు స్వరూప, గృహలక్ష్మి,ఆలపాటి సునీత,లక్ష్మీపార్వతి,టి సుజాత దరిశి శశికళ మరియు కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.





# విద్యార్థులకు సమస్యలు రాకుండా చూడాలి

## విద్యతో పాటు పరిశుభ్రతపై దృష్టి సారించాలి - వసతిగృహ విద్యార్థులు, సిబ్బంది వద్ద ఆరా

## కందులాపురం గురకుల బాలికల విద్యాలయం తనిఖీ చేసిన కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

కంభం, మేజర్‌న్యూస్: విద్యారంగంలో అనేక సంస్కరణలు చేపట్టి గురుకుల పాఠశాలల్లో, సంక్షేమ వసతిగృహాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడంతో పాటు వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందని, పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కందులాపురంలో గల డా. బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులతో ప్రత్యేకంగా ముట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. వసతి గృహంలో నీటి సమస్య ఉందని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్‌ఓ వాటర్ నిర్వహణ రూమ్‌ను, డార్మెటరీ, టాయిలెట్స్ ను జిల్లా కలెక్టర్ పరిశీలన చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజు బాలికలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా లేదా, శుభ్రం చేసే ప్రదేశాలు, బాత్రూములు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉన్నాయా, లేదా, వాటి నిర్వహణ, ఉదయం సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహిస్తున్న వేళలు, వసతి గృహ నిర్వాహకుల పనితీరు తదితర అంశాలలో వసతి గృహంలోని బాలికలను, సిబ్బందిని ప్రశ్నించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మెనూను కచితంగా అమలు చేయాలని, అలాగే నాణ్యతతో భోజనం విద్యార్థులకు అందించడంతో పాటు పరిసరాలు పరిశుభ్రత పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్, ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, తహసిల్దార్ కిరణ్, విద్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.








# 62 పనులు మంజూరులో 59 సర్వే పూర్తి

**మొదటి పేజీ తరువాయి** తెలుసుకున్నారు. పనులు చేయడంలో గుత్తేదారులు జాప్యం చేయడం ఏమిటని నిలదీశారు. కాలం చెల్లిపోయిన విద్యుత్ స్తంభాలు తొలగించి వాటి ప్రాంతంలో కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు. తీర ప్రాంతాలలో విద్యుత్ స్తంభాలు దెబ్బతింటున్నాయని అధికారులు సిఎస్ దృష్టికి తెచ్చారు. వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు. పనులు వేగంగా చేయాలని, నాణ్యతతో ఉండాలని మార్గ నిర్దేశం చేశారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో 71,025 స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయాలని లక్ష్యం కాగా ఇప్పుడు వరకు 50,108 మీటర్లు బిగించామన్నారు. మిగిలినవి త్వరలోనే ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సబ్ స్టేషన్ ల పరిధిలో విద్యుత్ తీగల ఏర్పాటు, నిర్వహణ పర్యవేక్షణపై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ సేవలపై ప్రజల స్పందన, ప్రజాభిప్రాయ సేకరణలో ఐదు ఫీడర్ల పరిధిలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని గుర్తించామన్నారు. ప్రజలు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోరా అంటూ అసహనం వ్యక్తం చేశారు. విద్యుత్ అంతరాయంలో సమయానికి మించి విద్యుత్ విడుదల చేయలేకపోతే ఉపేక్షించేది లేదన్నారు. కండెక్టర్లు, విద్యుత్ పరివర్తకాలు, ఫీడర్ చానల్స్ మార్చుకోవాలన్నారు. ఇంకొల్లు, నిజాంపట్నం, బాపట్లలో ఓల్టేజ్ సమస్య ఎందుకు వస్తుందని అధికారులను ప్రశ్నించారు. వీటిపై ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. సిబ్బంది అందుబాటులో ఉండడం లేదనే ఫిర్యాదులు మరోసారి పునరావృతం అయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. సౌర విద్యుత్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఏపీ చీఫ్ సెక్రటరీ చెప్పారు. పర్యావరణానికి ఎలాంటి హాని లేని సౌర విద్యుత్ వినియోగంతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ విషయంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. పీఎం కుసుమ్ పథకం కింద బాపట్ల జిల్లాలో 8,844 మంది రైతులకు సౌర విద్యుత్ పంపుసెట్లు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుందని పేర్కొన్నారు. లక్ష్యాలు చేరుకునేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచనలు చేశారు. తొలుత అన్నా క్యాంటీన్ నిర్వహణను పరిశీలించారు. బాపట్ల చేరుకున్న చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్‌కు ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, ఎస్పీ తుషార్‌డూడి, అధికారులు పుష్ప గుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, ఏపిసిపిడిసిఎల్ సిఎండి పి.పుల్లారెడ్డి, ఇన్‌ఛార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్‌ఓ జి.గంగాధర్ గౌడ్, విద్యుత్ శాఖ డైరెక్టర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.













# గత పాలకుల పాలనతో అస్తవ్యస్థం

## రాష్ట్రంలో అభివృద్ధి - సంక్షేమం కూటమితోనే సాధ్యం

## సుపరిపాలనలో తొలి అడుగులో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గత వైసిపి పాలకుల నిర్వాహకంతో రాష్ట్రం అస్తవ్యస్తమైందని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం గిద్దలూరు మండలంలోని అంబవరం, జయరాంపురం వెల్లుపల్లె గ్రామ పంచాయతీలలో పర్యటించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి గ్రామంలోని మహిళలను, అవ్వ తాతలను కలుసుకొని ఆప్యాయంగా పలకరించారు. గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంబవరం, వెల్లుపల్లె గ్రామాలలో రూ. 20 లక్షల రూపాయల అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం గ్రామ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి పాలకులు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చక పోగా రాష్ట్ర సంపదను దోచుకోవటానికే పాలన సాగించారే తప్ప రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేయలేదన్నారు. నవరత్నాల పేరుతో, రాష్ట్ర ప్రజలను నయవంచన చేశారని బటన్ నొక్కటం తప్ప రాష్ట్రంలో ఒక తట్ట మట్టి కూడా పోయలేదన్నారు. గత పాలకుల దోపిడీ పాలనతో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. 2024 అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేయటమే లక్ష్యంగా పెట్టుకుందని ఇప్పటికే నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో రూ. 50 కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్లు, ఆర్ %డ% బి రోడ్లు, లింక్ రోడ్లను నిర్మిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజలకు మంచి చేయటమే తెలుసునని, మేలు చేసిన కూటమి ప్రభుత్వాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు.

# ఏపిలో పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలేవి: ఎంపి మాగుంట ప్రశ్న

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్, ప్రకాశం జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి గుర్తించిన ప్రదేశాలు, ప్రాజెక్టుల మంజూరు, గత అయిదేళ్లలో నిధుల కేటాయింపు ఖర్చు, ప్రైవేటు వాటాదారుల సహకారం, స్థానికుల జీవనోపాధి పెంపు ప్రభుత్వ చర్యల గురించి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర పర్యాటక శాఖా మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్ వివరణ ఇచ్చారు. ప్రధానంగా పర్యాటక రంగ అభివృద్ధి రాష్ట్రాల అంశమని, రాష్ట్రాల ప్రతిపాదనలపై మౌలిక తదితర సదుపాయాలకు పలు పథకాల ద్వారా కేంద్ర పర్యాయాటక మంత్రిత్వ శాఖ ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు స్వదేశ్ దర్శన్ పథకాల కింద కాకినాడ – హెూప్ ఐలాండ్, కోరింగ వన్యప్రాణుల సంరక్షణ కేంద్రం, యానాం, కోటిపల్లికి రూ. 67.83 కోట్లు, నెల్లూరు పులికాట్ సరస్సు, ఉబ్బలమడుగు వాటర్ ఫాల్స్, నేలపట్టు, కొత్తకోడూరు, మైపాడు, రామతీర్థం, ఇస్కపల్లి



కి రూ.49.55 కోట్లు, బుద్దిస్ట్ సర్క్యూట్, బావికొండ, బోజ్జనకొండ, అమరావతి, అనుపుకి రూ.30.32 కోట్లు, సూర్యలంక బీచ్ కి రూ.9.7 కోట్లు, అరకుకు రూ.2.99 కోట్లు, చాలెంజెడ్ బేస్డ్ డెస్టినేషన్ డెవలప్మెంట్ పథకం క్రింద ఆహెూబిలానికి రూ2.50 కోట్లు, నాగార్జునసాగర్ బుద్దిస్ట్ హెరిటేజ్‌కు రూ.2.50 కోట్లు, కాపిటల్ ఇన్వెస్ట్మెంట్ పథకం కింద గండికోటకు, రాజమహేంద్రవరం అఖండ గోదావరికి రూ.113.75 కోట్లు, అమరావతి పట్టణానికి రూ.27.77 కోట్లు, శ్రీశైలం దేవస్థానానికి రూ.43.08 కోట్లు, సింహాచల శ్రీ వారాహి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి రూ.27.37 కోట్లు విడుదల కాగా, అన్నవరం దేవస్థానానికి రూ. 25.33 కోట్లు మంజూరైనదని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధికి అక్కడ స్థానికుల కుటుంబాలలో పర్యాటకులకు వసతి తదితర సౌకర్యాల ఏర్పాటుకు ప్రతిపాదనలను పంపుటకు ఇటీవల కేంద్రం రాష్ట్రాలకు మార్గదర్శకాలను ఇచ్చిందని కేంద్ర మంత్రి తెలియజేశారు.

# వేధింపులకు యువతి ఆత్మహత్య



దర్శి, మేజర్‌న్యూస్: వేధింపులకు తట్టుకోలేక యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన దర్శి లో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు బొట్లపాలెం గ్రామానికి చెందిన మాడపాకుల ఆంజనేయులు తన రెండవ కూతురు అయిన ఐశ్వర్యను 07.09.2023 న దర్శి టౌన్ లోని ఎల్. పి రోడ్ నందు నివాసం ఉంటున్న రావులకొల్లు వంశీకి ఇచ్చి వివాహం చేయగా, వివాహ సమయంలో సదరు వంశీకి 8 సెంట్ల స్థలము, 3 సవర్ల బంగారం కట్నంగా ఇచ్చినారు. వారికి ఇప్పటివరకు సంతానం కలుగలేదు. వివాహం జరిగిన కొన్ని రోజుల వరకు వంశీ ఐశ్వర్యను బాగానే చూసుకున్నట్లు, కానీ గత ఎనిమిది నెలల నుంచి కట్నం గా ఇచ్చిన 8 సెంట్లు స్థలమును తన పేరున రిజిస్టర్ చేయించమని మృతురాలు ఐశ్వర్యను వేధిస్తున్నాడు. కానీ ఫిర్యాది అమ్మ 8 సెంట్లు స్థలమును తన మనవరాళ్ళు ఇద్దరి పేరు మీద రిజిస్టర్ చేయించినట్లు వంశీ తెలుసుకొని, ఆ స్థలమును తన పేరు మీద రిజిస్టర్ చేయించలేదని కోపంతో వంశీ, అతని తల్లి అయిన రావులకొల్లు వెంకటరమణలు ఇద్దరు కలిసి ఐశ్వర్య ను మానసికంగా శారీరకంగా హింసిస్తూ వేధిస్తున్నట్లు, ఐశ్వర్య పేరు మీద ఉన్న స్థలమును వంశీ తన పేరు మీద రాయమని లేదా ఆ స్థలమును అమ్మి డబ్బులు తీసుకుని రమ్మంటూ వంశీ, వెంకటరమణ ఇద్దరు వేధిస్తూ ఉండగా, ఆంజనేయులుతన కూతురు ని తీసుకొని బొట్లపా లెం లోని తన ఇంటికి తీసుకొని వెళ్ళి కొన్ని రోజుల తర్వాత దర్శి లోని తన అల్లుడి ఇంటికి పంపినాడు. సోమవారంరాత్రి ఉరి వేసుకుందని తన అల్లుడైన వంశీ ఫోన్ చేసి ఐశ్వర్య ఇంట్లో ఉన్న స్లాబుకు ఉన్న ఇనుప హుక్కు కి చీరతో ఉరేసుకుని చనిపోయి నద ని తెలిపాడు. తన అల్లుడు వంశీ అతని అమ్మ వెంక ట రమణ ఇద్దరు కలిసి తన యొక్క కూతురి ఐశ్వర్య ని వేధించటం వలన, ఆ వేధింపులు తట్టుకో లేక చీరతో ఉరేసుకుని చనిపోయిందని మృతురాలి తండ్రి ఫిర్యాది ఇచ్చిన రిపోర్టు మేరకు దర్శి డిఎస్పి బి.లక్ష్మీనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## అద్దేపల్లి-ఐలవరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండలంలోని అద్దేపల్లి ఐలవరం గ్రామాలలో మంగళవారం పోలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ,వెద పద్ధతి ద్వారా వరి సాగు చేపట్టిన రైతులకు పలు సూచనలను అందచేశారు.యూరియా డిఏపి వంటి పోషకాలను సకాలంలో అందించటం ద్వారా నత్రజని,భాస్వరం పోషక లోపాలు రాకుండా జాగ్రత్త పడవచ్చు అని, తద్వారా పైరు ఎదుగుదల బాగుంటుంది అని తెలియచేశారు.అలాగే కలుపు నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతీ రైతు సేవా కేంద్రం పరిధిలో ఖరీఫ్ 2025 కి సంబంధించి ఈ క్రాప్ నమోదు చేయటం మొదలవుతుందన్నారు. కావున ప్రతీ రైతు, రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సహాయకులు ద్వారా వారి పంట వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు.పంటల భీమా,పంట నష్ట పరిహారం వంటి సమయాల్లో ఈ క్రాప్ యొక్క ఆవశ్యకతను వివరిం చారు. అనంతరం గ్రామాల్లో వెద పెట్టిన వరి పొలాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఇఓలు కె.లక్ష్మీ ప్రసన్న, వి.ఎ.ఎలు మహేంద్ర, ప్రవీణ్,ఎం.పి.ఇ.ఓ భార్గవి,గ్రామ రైతులు పాల్గొన్నారు.



## గోశాలకు వరిగడ్డి వితరణ

అద్దంకి, మేజర్‌న్యూస్:రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో స్థానిక హరిహర గోశాలకు రోటరీ మిత్రులు దాతల సౌజన్యతో 11,000/- రూపాయలు విలువైన వరిగడ్డి వితరణ కార్యక్రమం చేపట్టినట్లు రోటరీ అధ్యక్షులు శివ ధర పూర్ణచంద్రరావు తెలిపారు. గో సంపదను సంరక్షించు కోవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని, గోవు ప్రకృతి సేద్యానికి పుట్టినిల్లు లాంటిదని, ముక్కోటి దేవతలు గోవులో నిక్షిప్తమైనారని ఆయన అన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ అలహరి హరి ప్రసాదు, మాజీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, మలాది శ్రీనివాసరావు, చుండూరి మురళీ సుధాకర రావు, చిన్ని మురళీ కృష్ణ, ఊటుకూరు రామకోటేశ్వరావు, గోశాల సుబ్బారావు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న జిఆర్‌పి కానిస్టేబుల్ శేషయ్య



చీరాల, మేజర్‌న్యూస్: సింహపురి ఎక్స్‌ప్రెస్‌లో బ్యాగ్ పోగొట్టుకున్న మహిళకు తిరిగి బ్యాగ్ అందజేసి ఓజిఆర్‌పి కానిస్టేబుల్ తమన్నా నిజాయితిని చాటుకున్నారు. తెనాలికి చెందిన మహిళ సికింద్రాబాద్ నుంచి తెనాలి చేరుకొని బ్యాగ్ మర్చిపోయి రైలు దిగింది. వెంటనే తెనాలి జిఆర్పీ పోలీసులకు సమాచారం మహిళ అందించింది. రైలు బయలుదేరడంతో చీరాల సిఆర్పి పోలీసులకు సమాచారం అందించడంతో మహిళ బ్యాగ్‌ను డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ శేషయ్య మహిళలు మర్చిపోయిన బ్యాగ్‌ను తీసుకొచ్చాడు. ఈ బ్యాగులో నగలు, ఐదు వేల రూపాయలు, ఏటీఎం కార్డులు, క్రెడిట్ కార్డులు, ఆధార్ కార్డులు, ఇంటి తాళాలు ఉన్నాయి. వాటిని భద్రపరిచి ఎస్ఐ ఆదేశాల మేరకు ఆ మహిళను చీరాల జిఆర్పి పోలీస్ స్టేషన్‌కు పిలిపించి అక్కడ సిబ్బంది నేతృత్వంలో డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ తేళ్ల శేషయ్య చేతుల మీదగా ఆ మహిళకు ఆమె బ్యాగును అందజేశారు. ఈ సందర్భంగా ఆ మహిళ మాట్లాడుతూ ఫోన్ చేసిన వెంటనే స్పందించిన జిఆర్‌పి ఎస్ఐ జి.వెంకటాద్రికి అదేవిధంగా డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ శేషయ్యకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా చీరాల జిఆర్‌పి పోలీస్ వారికి కూడా ఆమె ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెనాలి జిఆర్‌పి ఎస్ఐ జి.వెంకటాద్రి చీరాల కానిస్టేబుల్ శేషయ్యను ప్రత్యేకంగా అభినందించారు.



## పశువులఎరువు పచ్చిరొట్టతో అధిక దిగుబడులు

రేపల్లె, మేజర్‌న్యూస్: ఈ ఖరీఫ్ సీజన్లో వరి పంటలకు అధిక మోతాదులో ఎరువులు వాడటం వల్ల పంట దిగుబడులు గణనీయంగా తగ్గిపోతాయని రేపల్లె వ్యవసాయ సహాయ సంచాలకులు అద్దేపల్లి లక్ష్మి రైతులకు తగు సూచనలు చేశారు. మంగళవారం రేపల్లె మండలంలోని కారుమూరు, రేపల్లె అర్బన్ వ్యవసాయ కేంద్రాలలో పొలం పిలుస్తుంది రా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎరువులను తగ్గించి పశువుల ఎరువులు, పచ్చిరొట్ట లతో పంటలు అధిక దిగుబడులు సాధించవచ్చునని రైతులకు విన్నవించారు. మండల వ్యవసాయ అధికారి ఏ. మహేష్ బాబు మాట్లాడుతూ వరి పంటలకు ప్రధానమంత్రి ఫసల్ బీమా క్రింద రైతు రూ. 800 లు చెల్లిస్తే నాలుగు లక్షలు భీమ వర్తిస్తుందని ఆయన రైతులకు వివరించారు. కౌలు రైతులు కౌలు రైతు కార్డు కొరకు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ అధికారులను కలసి తమ తమ కార్డులను తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గుడి రమాదేవి అంకా. సుబ్బారావు, ఎ ఈవో సుమంత్, వి. ఎ. ఎ.య శ్విని, ఎం.పీ.ఈ.వో. ప్రసాద్, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



## నియోజకవర్గ ఇన్‌ఛార్జికి పరామర్శ

రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ గణేష్ ఆరోగ్య సమస్యతో హైదరాబాదు యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు.వారిని మాజీ రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చిమట బాలాజీ, బాపట్ల జిల్లా అధికార ప్రతినిధి కర్రీ వెంకట కృష్ణారెడ్డి, వైయస్సార్ పార్టీ నాయకులు పిట్టు పనింద్ర రెడ్డి, గొర్రెపత్తి గోపి, మోపిదేవి చైతన్య లు మంగళవారం హైదరాబాదు వెళ్లి డాక్టర్ గణేష్ ను పరామర్శించారు.

## డ్రోన్ టెక్నాలజీ ఉపయోగించుకోవాలి



టంగుటూరు, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాలలో అత్యాధునిక డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించి ఖచ్చితమైన భూ రికార్డులతో ఆస్తి హక్కు పత్రాలు అందజేయాలని జిల్లా పంచాయతీ అధికారి జి.వెంకట నాయుడు తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి కమిషనర్ ఆదేశాల మేరకు రెండవ రోజు స్వామిత్వపై సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అత్యాధునిక డ్రోన్ టెక్నాలజీ ఉపయోగించి సర్వే నిర్వహించి, గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ళు ఉన్న కుటుంబాలకు ఖచ్చితమైన భూ రికార్డులతో కూడిన ఆస్తి హక్కు పత్రాలు ఇంటి యజమానులకు అందజేస్తారని తెలిపారు. దీనివల్ల గ్రామీణ ప్రజలకు ఖచ్చితంగా ఆస్తి యాజమాన్య డేటా అందుబాటులోకి వచ్చి తద్వారా ఆస్తి సంబంధిత వివాదాలు తగ్గుతాయి అని తెలిపారు. ఆస్తి పన్ను అంచనా వేయటం సులభ తరం అవుతుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న గ్రౌండ్ ట్రూ థింగ్ పనులను పరిశీలించి తగిన చూసినలు డిపిఓ వెంకట్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో, కెవి రామ సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



## క్షయ వ్యాధి బాధితులకు పౌష్టికాహారం పంపిణీ

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి సామాజిక ఆరోగ్య కేంద్రం నందు అద్దంకి టీబి యూనిట్ పరిధిలోని క్షయ వ్యాధి బాధితులకు పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమం మంగళవారం ఉదయం జరిగింది. జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, క్యూబ్ రూట్ ఫౌండేషన్ చీఫ్ ఆఫీసర్ అశోక్ వర్మ, అసిస్టెంట్ చైర్మన్ స్నేహ అగర్వాల్ సౌజన్యంతో సుమారు 200 మందికి పైగా పౌష్టికాహార కిట్లు పంపిణీ చేసినట్లు సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని వాహిలా చౌదరి తెలిపారు. క్షయ వ్యాధి బాధితులకు పౌష్టికరమైన ఆహారం అందించేందుకు దాతలు ముందుకు రావాలని ఆమె కోరారు. కార్యక్రమంలో డాక్టర్ పి వెంకట కిరణ్, డాక్టర్ తేజస్వి, డాక్టర్ అనిత జ్యోతి, డాక్టర్ ప్రదీప్ కుమార్, యూ పి హెచ్ సి డాక్టర్ జయసింహ, మోదేపల్లి పిహెచ్సి డాక్టర్ హర్ష, హెచ్ డి ఎస్ కమిటీ సభ్యులు ధర్మవరపు నాగేశ్వరరావు, బాపట్ల జిల్లా పి పి ఎ కోఆర్డినేటర్ కార్తీక్, టిబి యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శిగా జి.వి.నారాయణ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణం కు చెందిన డాక్టర్ జివి నారాయణ భారతీయ జనతా పార్టీలో మొదటిసారిగా డాక్టర్ జె వీ నారాయణ ను అధికార ప్రతినిధిగా విధులు నిర్వహించను భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి కృషి ఫలితంగా భారతీయజనతా పార్టీ జిల్లా అధికారులు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు.అంతేకాకుండా ప్రకాశం జిల్లాలోని గిద్దలూరు నియోజకవర్గం మార్కాపురం నియోజకవర్గ కనిగిరి నియోజకవర్గం అధికార ప్రతినిధిగా నియమించెను డాక్టర్ జె వి నారాయణ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నాయకులు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్మి చేయకుండా ఈ మూడు నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## రైతులు తప్పనిసరిగా ఈపంట నమోదు చేయించుకోవాలి



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని వేములపాడు, బి.మద్దు లూరు గ్రామాలలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంతనూతలపాడు మండల వ్యవసాయ అధికారిణి పి. పావని రైతులతో మాట్లాడుతూ 2025-26 సంవత్సరం ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కి సంబంధించిన 'ఈ పంట నమోదు యాప్' గ్రామ వ్యవసాయ సహాయకులు వద్ద ప్రస్తుతం అందుబాటులో ఉన్నందున రైతులందరూ వెంటనే రైతు సేవా కేంద్రాలలోని గ్రామ వ్యవసాయ సహాయకులని సంప్రదించి ప్రస్తుతం సాగులో ఉన్న అన్ని పంటలను ఈ పంట నమోదులో చేయించుకుంటేనే వ్యవసాయ శాఖలో అమలవుతున్న పథకాలు లభిస్తాయన్నారు. ముఖ్యంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం, ఇన్పుట్ సబ్సిడీ, వ్యవసాయ యాంత్రీకరణ, అన్నదాత సుఖీభవ, ప్రభుత్వం వారు నిర్వహించే కొనుగోలు కేంద్రాల్లో రైతులు పండించిన పంట ఉత్పత్తులను అమ్ముకోవడం, సున్నా వడ్డీ మొదలగు పథకాలకు అర్హులవుతారని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు ఎస్.వెంకటరావు, కె.వి సుబ్బారెడ్డి గ్రామ వ్యవసాయ సహాయకులు కే.విజయ భాస్కర్, సి.హెచ్. కళ్యాణ యాదవ్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయ రంగంలో అధిక దిగుబడులు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్నప్పుడు మాత్రమే వ్యవసాయ రంగంలో అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి సిహెచ్ విజయరాజు రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని అడవులదీవి, మరియు బావాజీ పాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం నారుమడి 15 నుండి 20 రోజుల దశలో ఉందని ఈ దశలో నాలుగు సెంట్లు నారుమడికి రెండు కేజీల యూరియా మరియు ఒక కేజీ పొటాష్ వేయాలన్నారు. చీడపీడలను గుర్తించి సస్యర రక్షణ చర్యలను చేపట్టాలని వ్యవసాయ అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ లు అయినంపూడి సతీష్, జాన్ రాజ్, ఎం పి ఈ ఓ వెంకటరమణ మరియు ఏపీ సీఎన్ ఎఫ్ డివిజనల్ అధికారి బి .శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

## ఎస్టీ మహిళలపై అక్రమ కేసులు: మిరియం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఎస్టి మహిళలపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించి తెలుగుదేశం పార్టీ నాయకులు ఆనందం పొందు తున్నారని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్, కరేడు రైతు ఉద్యమ నాయకుడు మిరియం శ్రీని వాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలి పారు. పోలీసు యంత్రాంగం మొత్తం ఇండో సోలా ర్ పరిశ్ర మల వారికి పూర్తిస్థాయిలో వత్తాసు పలుకు తూ రైతులపై రైతు కూలీలపై అక్రమంగా కేసులు బనాయిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నా రని అలాంటి వాటికి భయపడే ప్రసక్తే లేదని రానున్న రోజుల్లో ఉద్య మాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేసే విధంగా కార్యచ రణను త్వరలో ప్రకటి స్తామని గ్రామంలోకి ఎవరు రావొద్దంటూ పోలీసు వారు ప్రకటించడం ఎంత వరకు న్యాయం అని ప్రశ్నించారు. పోలీసు వారు రాజ్యాంగం ప్రకారం వ్యవ హరిం చాలే తప్ప అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించడం తగ దని తెలి పారు. రైతులపై, ఎస్టీ మహిళలపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తి వేయాలని లేని ఎడల ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని శ్రీనివాసులు తెలిపారు.



## వాహనాలకు ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలి

పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: రహదారులపై ప్రయాణం చేసేటప్పుడు వాహనదారులు తప్పనిసరిగా ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు చందోలు ఎస్సై శివకుమార్ యాదవ్.మండల పరిధిలోని రెడ్డి పాలెం టోల్ గేట్ సెంటర్ నందు మంగళవారం సాయంత్రం వాహనాలను తనిఖీ చేసి చందోలు ఎస్సై వెంకట శివకుమార్ వాహనాలకు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ఆటోలో ప్రయాణించేటప్పుడు ఎక్కువ మందిని ఎక్కించరాదని ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా చేస్తే ఎంత టి వారి పైన అయినా చర్యలు తీసుకుంటామని ఆటో డ్రైవర్లకు తెలియజే శారు. తనిఖీలలో ట్రైనింగ్ ఎస్ఐ రాజ్యలక్ష్మి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అవగాహనతో ఉండాలి

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థి సైబర్ నేరాలు పట్ల తప్పని సరిగా అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని దోర్నాల ఎస్సై .వి మహేష్. అన్నారు. మంగళవారం దోర్నాలలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల నందు గుడ్ టచ్– బాడ్ టచ్, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుష్పరిణామాలు తదితర అంశాల పై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్సై. వి. మహేష్. మాట్లాడుతూ, పోక్సో చట్టాలు, స్వీయ రక్షణ పద్ధతులు, ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో మోసాలు, మహిళలపై జరిగే నేరాలు, సమాజంలో యువత ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి విద్యార్థులకు స్పష్టంగా వివరించారు. అలాగే డయల్ 100/112 సేవల వినియోగం, ఓటిపి మోసాలు, ఫేక్లోన్ యాప్స్, వాట్సాప్ ఫేక్ లింకులు, డిజిటల్ అరెస్ట్ మోసాలు వంటి సైబర్ మోసాలపై అవగాహన కల్పించా రు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులకు రుణాల మంజూరు వేగవంతం చేయండి




దర్శి, మేజర్‌న్యూస్: వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించి అర్హత కలిగిన వారికి రుణాలు మంజూరు వేగవంతం చేయాలని దర్శి మున్సిపల్ కమీషనర్ వై. మహేశ్వర రావుకోరారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన పట్టణ స్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తోన్న వివిధ ప్రభుత్వ పథకాలలో అర్హత కలిగిన వారికి త్వరితగతిన అందించాలని అన్నారు. ముఖ్యంగా పొదుపు సంఘాలకు ఈనెల నుంచి మహిళాశక్తియాప్ ద్వారా పారదర్శకంగా మంజూరు చేసేందుకు ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం యాప్ ను తీసుకు వచ్చిందన్నారు. తద్వారా ఎక్కడా కూడా డూప్లికేట్ గ్రూపులు, ఫేక్ గ్రూపులకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే స్వయం ఉపాధి కొరకు రుణాలు ఇచ్చి వ్యాపార యూనిట్లు నెలకొల్పాల న్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు త్వరలో తృప్తి క్యాంటీన్‌ఏర్పాటుకు స్థల పరిశీలన చేసి తదుపరి మహిళా సంఘాల సభ్యులలో 4గురికి బ్యాంకుల ద్వారా ఋణం ఇప్పించడం జరుగుతుం దన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన మేరకు ప్రతి కుటుంబం నుంచి ఒక వ్యాపార వేత్తను తయారు చేసే క్రమంలో బ్యాంకుల పాత్ర కీలకమని అన్నారు. ఈ సమావేశంలో మెప్మా సిటీ మిషన్ మేనేజర్ కె రఘు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు వై రవీంద్ర, కె మరియమ్మ, డి ఇ వో కె సురేష్, పట్టణంలోని పలు బ్యాంకుల మేనేజర్లు, మెప్మా ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి



దర్శి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీలో సీజన్ వ్యాధులు రాకుండా ముందు చర్యలు చేపట్టాలని చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య అధికారులను ఆదేశించారు. దర్శి మున్సిపల్ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సమా వేశం మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు వర్షాలు పడుతుండటంతో ఇప్పుడు వచ్చే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి అని అంటువ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండ తగు చర్యలు తీసుకోవాలని ప్రతి వార్డులలో మురుగునీరు లేకుండా చూడాలని బ్లీచింగ్ ను చల్లాలని ఆయన తెలిపారు. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన డ్రైన్స్ నిర్మించేందుకు ఉడ నుంచి 150 కోట్లు మంజూరైనట్టు అవసరమైన డ్రైన్స్ నిర్మించే విధంగా చర్యలు తీసుకునే విధంగా కౌన్సిల్ ఆమోదించింది. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వరరావు , వార్డు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాల పనితీరుపై కేంద్రం ఆరా



ముండ్లమూరు, మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం నిధుల ద్వారా మంజూరై అమలు జరుగుతున్న జరుగుతున్న పథకాల అమలుపై మంగళవారం ముండ్లమూరు మండలం భీమవరం ,పూరిమెట్ల గ్రామ పంచాయతీలలో ఎన్. ఎల్. యం కేంద్ర బృందం పరిశీలించింది. స్థానిక ఎంపీడీవో శ్రీదేవి ఆధ్వర్యంలో కేంద్ర బృంద సభ్యులు ప్రభాత్ శర్మ, నందలాల్ గుర్జార్ భీమవరం , పూరిమెట్ల గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించి లబ్ధిదారులతో మాట్లాడి వివరములు తెలుసుకున్నారు. గ్రామపంచాయ తీలో కేంద్ర ప్రభుత్వం నిధులతో చేపట్టిన యం. జి. ఎన్. ఆర్. జి. ఈ. ఎస్ చేపట్టిన రైతు వారి కుంటలు , క్యాటీ షెడ్లు , పశువుల నీటి తొట్టి , జాతీయ భద్రత పెన్షన్ల పంపిణీ, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, వెలు గు సంక్షేమ పథకాలు సంబం ధించిన రికార్డులను మరియు పనులను పరిశీలి ంచటమైనది. ఈ కార్యక్రమం లో ఎ. పి. డి బసవ సుబ్బారావు, వెలుగు ఎ. పి. డి లక్ష్మీ రెడ్డి , ఎ. పి. ఓ వెంకట్రావు గ్రామ పంచాయతీ సర్పంచులు పంచాయతీరాజ్ ఏఈ వెంకటే శ్వర్లు, ఈసీ శివరామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యా విభాగం బృందాన్ని రానివ్వని పాఠశాల సిబ్బంది



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో బీసీ గురుకుల పాఠశాలలు అధ్వానంగా ఉన్నాయని విద్యార్థులకు వసతులు లేవని వాటిని పరిశీలించేందుకు వైసిపి పార్టీ తరపున నాయకులు పాఠశాలలను సందర్శించాలి వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మరకు వైసిపి బాపట్ల విద్యా విభాగం జిల్లా అధ్యక్షుడు ఎల్లావుల సోహిత్ యాదవ్ మరియు రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ షేక్ ఫరోజ్ మంగళవారం నిజాంపట్నం లోని మహత్మ జ్యోతి పూలే బీసీ రెసిడెన్స్ కళాశాల మరియు పాఠశాలను సందర్శించారు. అయితే బాపట్ల జిల్లా విద్యా విభాగం అధ్యక్షుడు సోహిత్ యాదవ్ మాట్లాడుతూ మా నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు నిజాంపట్నం బీసీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అన్ని వసతులు బెంచీలు, మెను ప్రకారం రుచిక రమైన భోజనం, త్రాగునీరు, నీటి సౌకర్యాలు, టాయిలెట్లను, పరిశీలించుటకై పాఠశాలకు రావడం జరిగిందన్నారు. అయితే ఇక్కడ పాఠ శాల ఉపాధ్యాయులు, మరియు సిబ్బంది రాజకీ య ఓ త్తులతో మమ్ముల్ని పరిశీలించకు ండా ప్రిన్సిపాల్ లేరనే సాకుతో మా పరిశీల బృం దాన్ని వెనక్కి పంపినట్లు ఆయన తెలియజేశారు.



## వ్యవసాయ యాజమాన్య పద్ధతులపై అవగాహన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన కింద ఖరీఫ్ సీజనులో సాగుచేయు పంటలకు సంబంధించి పాటించవలసిన యాజమాన్య పద్ధతులపై జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని రేగులచెలక గ్రామంలో రైతులకు అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జి.మధుబాబు ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందిస్తున్న వ్యవసాయ సంక్షేమ పథకాలు అన్నదాత సుఖీభవ, పియం కిసాన్ గురించి అదేవిధంగా వ్యవసాయ యాంత్రీకరణ, విత్తనాలు భూసార పరీక్షలు గురించి వివరించారు. జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం వ్యవసాయ అధికారిణి ఏ.శైలజ భూసార పరీక్షల ఫలితాలు ఆధారంగా ఎరువుల ఉపయోగం, వివిధ పంటలకు సంభందించి తెగుళ్ల నివారణ అధిక దిగుబడి సాధించడానికి తీసుకోవలసిన యాజమాన్య పద్ధతులు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు జి.మధుబాబు, ఏ.శైలజ, ఎంపిఇఓ పావలి శ్రీనివాసులు, వ్యవసాయ సిబ్బంది చిరంజీవి, వెంకటేశ్వర్లు, గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.




## వైష్ణవి మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని వైష్ణవి మహిళా డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ రామన విజయలక్ష్మీ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు .విద్యార్థులకు ఉద్యోగాలు కల్పనే తమ సంస్థ ధ్యేయమన్నారు .ఫ్రెషర్స్ డే సందర్భంగా విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి .అదే విధంగా వివిధ రంగాలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులను కరస్పాండెంట్ ,ప్రిన్సిపాల్ ,అధ్యాపకులు అభినందించారు .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నారబోయిన వెంకటేశ్వర్లు ,అధ్యాపకులు హనోక్ కుమార్ ,నారాయణ ,వెంకటయ్య ,హరినారాయణ ,భాగ్యలక్ష్మి ,అంజని ,విద్యార్థులు పాల్గొన్నారు .

# ఘనంగా యువనేత ముక్కు జయసింహారెడ్డి జన్మదిన వేడుకలు

సిఎస్ పురం,మేజర్‌న్యూస్: ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి కుమారుడు యువనేత ముక్కుజయ సింహారెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం రాత్రి మండలకేంద్రమైన సీఎస్ పురం పట్టణంలో రహమత్ నగర్ కాలనీ(ఎంపిడిఒ ఆఫీసు వెనుక)అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, యువనేత పంచాయతీ వార్డుమెంబర్ మన్నేపల్లి కార్తీక్ నాయుడు,సొసైటీచైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి,నాయకులు కేక్ కటింగ్ చేసి యువనేత జయసింహారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా కేక్,మిఠాయిలు



పంచిపెట్టారు. అనంతరం పలువురు మాట్లాడుతూ తండ్రికి తగిన తనయుడిగా ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి కుమా రుడు ముక్కుజయసిం హారెడ్డి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి చిన్నవయస్సులో సేవారం గంలో రాణించి ప్రజల అభిమానాన్ని పొందుతున్న యువనేత జయసింహారెడ్డి భగవంతునిదయ, ప్రజల ఆశీస్సులు పొంది రానున్న రోజుల్లో ఉన్నతస్థాయిలో రాణించి ప్రజలకు సేవలు అందించాలని తెలిపి జయసింహారెడ్డికి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య, సీనియర్ నాయకులు యన్.సి. మాలకొం డయ్య, సొసైటీ అధ్యక్షుడు చెరుకుపల్లె వెంకటరెడ్డి, యువనేత మన్నేపల్లి కార్తీక్ నాయుడు, పోకల మాల్యాద్రి,బత్తుల వెంకటాద్రి, వెంకట కొండయ్య, బి.వెంకటరామయ్య, తోటమహేష్, శ్రీకాంత్ బ్రదర్స్,బి.సురేష్ బ్రదర్స్(ఆకుల) కె.యేసుదాసు,స్థానికులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు యువకుడికి గాయాలు



దర్శి, మేజర్‌న్యూస్: పొలంలో చెత్తను పెట్రోల్‌తో తగలబెడుతుం డగా ప్రమాదవశాత్తు యువకుడికి గాయాలైన సంఘటన మంగళ వారం చోటుచేసుకుంది. గంగ దేవ పల్లి గ్రామమునకు చెందిన భత్తుల రమేష్ పొలంలో చెత్తను పెట్రోల్ తో తగుల బెట్టుచుండగా ప్రమా దవశాత్తు ఆ పెట్రోలు ఒంటిపై పడి అతనికే నిప్పు అంటుకొని ఒళ్లంతా కాలిపోయినది.సమా చా రం అందుకున్న 108 సిబ్బంది ఈ. యం. టి యోహాను.పైలట్ వెంకటప్పయ్య.. లు. ఘట నా స్థలానికి చేరుకొని క్షతగాత్రునికి వైద్యము చేసుకుంటూ దర్శి గవర్నమెంట్ హాస్పటల్ నందు చేర్పించారు. ప్రస్తుతము అతని ఆరోగ్యం నిలకడగా ఉన్నదని సమాచారం.



## తెగుళ్ల నివారణకు చర్యలు చేపట్టాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని చీర్లదిన్నె, బల్లిపల్లి గ్రామాలలోని రైతు సేవ కేంద్రాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు .ముందుగా ఆయా గ్రామాలలో సాగు చేస్తున్న పంటలను రైతులతో కలిసి మొక్కజొన్న ,పెసర పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు .అనంతరం రైతు సేవ కేంద్రం నందు సమావేశం నిర్వహించారు .ఈ సంధర్భంగా వ్యవసాయ అధికారి షేక్ జైనులాబ్దిన్ మాట్లాడుతూ లేత దశలోనే మొక్కజొన్న లో కత్తెర పురుగు ఆశించే అవకాశం ఉందని ,పంట వేసిన 30 రోజుల లోపు గుళికలను మొక్క మొదలులో వేయటం వలన పురుగులు చనిపోతాయి అని తెలిపారు.అదే విధంగా ప్రభుత్వం ద్వారా సబ్సిడీ పై వచ్చిన కందులు మినికిట్స్ పంపిణీ చేశారు .ఉద్యాన శాఖ అధికారి పి విష్ణుప్రియ మాట్లాడుతూ పండ్ల మొక్కలు వేసిన ప్రతి రైతు ఈ పంట నందు నమోదు చేయించుకోవాలని తెలిపారు. పశువైద్య అధికారి కె రాజశేఖర్ రెడ్డి పశువుల సంరక్షణ గురించి సూచనలు ,సలహాలు ఇచ్చారు .ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వెంకటరెడ్డి ,వినయ్ ,రైతులు పాల్గొన్నారు .

## గిన్నిస్ రికార్డుల్లో మెగా పిటిఎం పట్ల టిఎన్‌యుఎస్ హర్షం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రపంచం లోనే అతిపెద్ద పేరెంట్-టీచర్ మీటింగ్ నిర్వహించి గిన్నిస్ ప్రపంచ రికార్డును నెలకొల్పడం 53.4 లక్షల పేరెంట్స్, టీచర్స్ పాల్గొన్న అతిపెద్ద పీటీఎంగా రికార్డ్ మరియు ప్రత్యక్షంగా పరోక్షంగా 1.5 కోట్ల మంది హాజరు అయ్యేలా చేసి ప్రపంచం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా చేసిన విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ కి, విద్యా శాఖ అధికా రులకి తెలుగునాడు ఉపాధ్యాయ సం ఘం మార్కాపురం, కనిగిరి డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు రెహమాన్, మండ్ల శ్రీనివాసులు,గౌరవ అధ్యక్షులు బాలగురువులు,సహా కార్యదర్శి రామకృష్ణ,రెహంతుల్లా, ప్రసాద్ ఒక ప్రకటన లో అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## పాలన అంటే ప్రజలకోసమే: అమీర్ బాబు

పామూరు, మేజర్‌న్యూస్: ప్రజల గుండెల్లోకి అడుగు పెడుతున్నాం తలుపుతడితే బాధలు వినిపిస్తున్నాయి.మ మంచి పాలన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు ఆ ఆశకు ఒక్కటే ప్రత్యామ్నా యం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమే అని పట్టణ టిడిపి అధ్యక్షుడు సయ్యద్ అమీర్ బాబు అన్నారు. మంగళవారం పామూరు పట్టణంలోని 272వ బూత్ పరిధిలో "సూపరి పాలనలో తొలి అడుగు" పేరుతో నిర్వహించిన కరపత్రాల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజలకు కరపత్రాలు అందజేస్తూ ప్రతీ ఇంటి తలుపు తట్టి గత ప్రభుత్వం ఇచ్చిన బాధలు టీడీపీ అందించబో యే భవిష్యత్ మార్గదర్శకతను వివరించారు. నాయకత్వం అంటే భరోసా ఇవ్వాలి నవ్యాంధ్ర



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతిలోనే ప్రజలకు రక్షణ ఉంటుంది అవినీతి, అరాచక పాలనకు ముగింపు చూపా ల్సిన సమయం ఇది అంటూ అమీర్ బాబు గట్టి స్వరం తో వివరించారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ ఇన్చార్జ్ షేక్ చిన్న హాజరత్, కె ఎస్ ఎస్ సభ్యులు బాబు పాల్గొన్నారు.

## సామిత్వ లక్ష్యాలపై శిక్షణ



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని 24 గ్రామ పంచాయితీలలో సామిత్వ కార్యక్రమాలు చేపట్టుటకు స్థానిక ఎంపిడిఓ కార్యాలయం సమావేశ మందిరంలో శిక్షణా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు .ఈ సందర్భంగా ఎంపిడిఓ ఓ ప్రభాకర శర్మ మాట్లాడుతూ సామిత్వ ద్వారా కచ్చితమైన భూరికార్డులు కొరకు డ్రోన్ టెక్నాలజీ ద్వారా సర్వే చేసి గ్రామాలలో ఇల్లు కలిగి ఉన్న కుటుం బాల వారికి రికార్డు ఆఫ్ రైట్స్ అందిస్తారని తెలిపారు .తద్వారా గ్రామీణ భారత ప్రగతిని పెంపొందించడం ,గ్రామీణ ప్రజలకు ఖచ్చితమైన ఆస్తి యాజమాన్య డేటాను అందిం చి తద్వారా ఆస్తి సంభందిత తగాదాలను తగ్గిం చడం జరుగుతుందన్నారు .ఆస్తి పన్ను ముదింపునకు సులభతరంగా ఉంటుందని తెలియజేశారు .సామిత్వ లక్ష్యాలను సాధించు టకు సచివాలయం సిబ్బందికి శిక్షణా ఇస్తున్నా మని గ్రామాలలో సక్రమంగా నిర్వహించాలని సూచించారు .ఈ శిక్షణా కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ ఎం వి రామ్మోహన్ రెడ్డి , టివోటీ వెంకటేశ్వర్లు ,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు , డిజిటల్ అసిస్టెంట్లు ,విఆర్వోలు ,సర్వేయర్లు , పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు .

## కంది పంట సాగు రైతులు ఇన్సూరెన్స్ చేసుకోవాలి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలో ఖరీఫ్ సీజన్లో కంది పంట సాగు చేయు రైతులు ఈనెల 31వ తేదీలోపు మీసేవ లేదా గ్రామ సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్ వద్ద ఎకరానికి 430 రూపాయలు చొప్పున ప్రీమియం చెల్లించి ఇన్సూరెన్స్ చేయించుకుంటే, భవిష్యత్తులో వర్షాబావ కారణాల వలన దిగుబడులు తగ్గినట్లయితే ఎకరానికి 21,500 రూపాసయల బీమా వర్తిస్తుందని మంగళవారం నాడు నందనవనం, ఉమ్మనపల్లి గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వనమా రవికుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడు తూ ఖరీఫ్ పంట నమోదు లో భాగంగా



డిజిటల్ క్రాప్ సర్వే ప్రారంభించడం జరిగింది అని, రైతులందరూ తాము సాగు చేయుచున్న పంటల వివరాలను రైతు సేవా కేంద్ర సిబ్బందికి తప్పక తెలియచేసి పంట నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పెంచికల రామకృష్ణ కాసిం తొలినాటి ప్రభుదాస్ వ్యవసాయ విస్తరణ అధికారి గోపికృష్ణ, రైతు సేవ కేంద్ర సిబ్బంది రవిరాజశేఖర్ నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

## ఈదర, భీమవరం గ్రామాల్లో పొలం పిలుస్తుంది

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలం లోని ఈదర మరియు భీమవరం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవ సాయ అధికారి ఎ. తిరుమల రావు మాట్లాడు తూ రైతులందరూ వేసిన ప్రతి పంటను ఈ- క్రాప్ బుకింగ్ చేయించుకోవాలని కోరారు. అదే విధంగా పంట భీమా వరికి ఎకరాకు 860 రూపాయలు, కందికి 430 రూపాయలు, సజ్జకి 150 రూపాయలు, మిర్చికి 4500 రూపా యలు, మినుముకు 205 రూపాయలు, నువ్వు లు 180 రూపాయలు, పత్తికి ఎకరాకు 2100 రూపాయిలు ప్రీమియంగా ప్రభుత్వం నిర్ణయించడమైనది.



## గుడ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద గొల్లపల్లి జిల్లా పరిష ఉన్నత పాఠశాలో సైబర్ నేరాలు బాలికల సంబంధిత నేరాలపై అవగాహన కార్యక్రమం మంగళవారం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగాఎస్ఐ కె మాధవరావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థిని విద్యా ర్థులు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా సైబర్ నేరాలపై అవగా హన కలిగి ఉండాలని పాఠశాల ఆవరణంలో గుర్తుతెలియని వ్యక్తులు సంచ రిస్తుంటే తగిన సమాచారం పోలీసు సిబ్బందికి అందించాలని యువత డ్రగ్స్ కొకై న్ మత్తు పదార్థాల బారిన పడి ఎక్కువ మంది చెడిపోతున్నారని మంచి చదువులు చదివి మన ఊరికి మన పాఠశాలకు మన తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యా యుని ఉపాధ్యాయులు విద్యార్థుని విద్యార్థులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు



## మొక్కలతోనే సమాజం మనుగడ: సిఐ

దర్శి మేజర్ న్యూస్. సమాజ మనుగడ మొక్కలపైనే ఆధారపడి ఉందని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని దరిశి సీఐ వై రామారావు కోరారు. చంద్రన్న పచ్చదనం కార్యక్రమం మండలంలోని రాజంపల్లి గ్రామంలో మాజీ ఎంపీపీ పనిధపు వెంకట రామయ్య, చల్ల పుల్లయ్య అధ్యకతనా ,గొట్టిపాటి లక్ష్మి, లలిత్ సాగర్ ఆదేశాల తో, గురువు అచ్చెన్నాయుడు ఆశీస్సులు తో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు లకు దర్శి సి ఐ ఎండ్లూరి రామారావుగ్రామస్తులు లకు,మొక్కలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సి ఐ రామారావు మాట్లాడుతూ, వాతావరణం లో సమతుల్యత గా ఉండాలి అంటే అందరూ మొక్కలు పెంచాలి అని, ఎండలు లేకుండా వాతావరణం బాగా ఉండాలన్న మొక్కలు పెంచాలి అని అన్నారు. ప్రతి ఒక్కరు తమ పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటడం చేయించాలి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో ,, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఎల్‌ఆర్‌జి 52 కందిరకం గురించి వివరించిన శాస్త్రవేత్తలు

దర్శి మేజర్ న్యూస్.దర్శి మండలంలోని స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో కంది సాగు యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమాన్ని అలవలపాడు, తిమ్మాయిపాలెం, కట్టుబడి వారి పాలెం, ఈదర, సింగన్నపాలెం, ఎన్ఎస్పి అగ్రహారం గ్రామ ఎస్సీ రైతులకు కె వి కె కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ జి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కందిరకం ఎల్.ఆర్.జి 52 రకం యొక్క గుణగణాలను రైతులకు వివరించారు. అదేవిధంగా కంది సాగులో రైతులు చేపట్టబోయే సస్యరక్షణ పద్ధతుల పైన అవగాహన కల్పించడం జరిగింది.. కంది సాగుకు ఎలాంటి చీడపీడలు ఆశిస్తాయి, అవి ఆశించినప్పుడు ఎలాంటి సమగ్ర సస్యరక్షణ పద్ధతులను రైతులు చేపట్టాలో ఈ సందర్భంగా ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమం అనంతరం రైతులకు కంది ఎల్.ఆర్.జి 52 రకాన్ని 50 మంది ఎస్సీ రైతులకు ఎస్సి ఉప ప్రణాళిక 2025-26లో భాగంగా ఒక్కొక్కరికి రెండు కిలోలు చొప్పున అందజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ టి వెంకటేశ్వర్ రెడ్డి, టీ మానస, రైతులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుంది

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల మండలం లోని అయినముక్కల మరియు దోర్నాల గ్రామ లలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ పాల్గొని గ్రామం లో సాగు చేసిన ప్రత్తి పంటను సందర్శించి యాజమాన్య పద్ధతులు గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏ సి ఓ చైతన్య కుమార్, ఏపీ సీ ఎన్ ఎఫ్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## హెచ్ఎం, జూనియర్ అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు

### రాగి జావా బదులు రాగి లడ్డు, 325 కేజీలు తగ్గిన బియ్యం

### నో ఎగ్స్, నో రికార్డ్స్‌పై బాలల కమిషన్ సభ్యురాలు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో రికార్డులు అమలు, మెనూ పాటించటం లోనూ ప్రభుత్వ నియమ నిబంధనలను ఉల్లంఘించినందుకు గాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జూనియర్ అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి ఆదేశించారు. మంగళవారం రాజుపాలెం, కొత్తపట్నం హైస్కూల్ నందు ఆకస్మిక తనిఖీ చేశారు. రాజుపాలెం హైస్కూల్ నందు ప్రహరీ గోడ లేదని ఎస్ ఎంసి చైర్మన్ ఉపాధ్యాయులు ఆమె దృష్టికి తేవడంతో జిల్లా కలెక్టర్ డి ఇ ఓ దృష్టికి తీసుకెళ్తామన్నారు. పాఠశాలకు 100 మీటర్ల లోపు పొగాకు సంబంధించిన పదార్థాలు అమ్మరాదని, అమ్మిన వారిపై చర్య తీసుకోవాలని ఎస్సై ను ఆదేశించారు. యువ శక్తి ప్రహరీ క్లబ్ కమిటీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కొత్తపట్నం హై స్కూల్ హెచ్ఎం తాళాలు తీసుకుని వెళ్లడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషన్ మరో సభ్యురాలు నీలిమ జిల్లా లీగల్ ప్రొబేషన్ అధికారి రత్న ప్రసాద్ ఎంఈఓ 1 తులసి కుమారి, ఎం ఈ ఓ 2 పద్మావతి, సమగ్ర శిక్ష సీఎం ఓ సోనీ రూతు, రాజుపాలెం హై స్కూల్ హెచ్ఎం డి రాజేష్, ఎస్ఎంసి చైర్మన్ మణికుమార్, ఎంపీటీసీ కోటేశ్వరరావు ప్రైమరీ స్కూల్ హెచ్ఎం జగన్నాథరావు హై స్కూల్ స్టాఫ్ సెక్రెటరీ హరిబాబు, ఇన్చార్జి హెచ్ఎం దేవకృపమ్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మోటుమాల, గుండమాలలో 'పొలం పిలుస్తోంది'



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : మోటుమాల గుండమాల, గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది' కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తుందిలో మండల వ్యవసాయ అధికారి కిషోర్ బాబు మాట్లాడుతూ ప్రతీ రైతు వేసిన పంటను ఈ- పంటలో నమోదు చేసుకోవాలని, అందుకు గాను గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని చెప్పి, ఈ - పంట నమోదు చేసే ప్రక్రియను దగ్గర ఉండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ఏఈఓ సిహెచ్ అజయ్ కుమార్, వీఏఏ కల్పన, వికాస్, సురేష్ ,శ్రీనివాసులు, ప్రవీణ్, నంద కిషోర్, శశి, మార్కెటింగ్ శాఖ నుండి కిషోర్, డేవిడ్, రైతులు పాల్గొన్నారు.

## ఏకేయూ ప్రాంగణంలో 'వనీకరణకు' అధిక ప్రాధాన్యత

### - మొక్క నాటిన ఉపకులపతి ప్రొఫెసర్ మూర్తి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ప్రాంగణం నందు 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమం ద్వారా వనీకరణకు అధిక ప్రాధాన్యతను కల్పించి రెండు ప్రాంగణాలను అత్యంత పచ్చదనంగా తీర్చి దిద్దుతామని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి అన్నారు. మంగళవారం ఆంధ్ర కేసరి యూని వర్సిటీ ఒంగోలు ప్రాంగణంలోని పరి పాలన భవనం ముందు ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమం లో భాగంగా ఆయన మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్.కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్, యూజీ విభాగం ఏ.సి.టీ.ఈ. డాక్టర్ ఎన్.సురేష్, గార్డెనర్ రమేష్ తదితరులు ఉన్నారు.

## కరేడు గిరిజన మహిళలకు అండగా బిసివై

### అరెస్టు కాబడిన గిరిజన మహిళలకు బెయిల్ మంజూరు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : కరేడు గిరిజన మహిళలకు బిసివై అండగా నిలిచింది. కరేడు ఉద్యమానికి మొదట శ్రీకారం చుట్టిన బీసీవై పార్టీ అధినేత రామచంద్రయాదవ్ బాధితులతో కలిసి ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారు. తాజాగా అక్కడి గిరిజన మహిళలను పోలీసులు శనివారం అరెస్టు చేయగా అధినేత ఆదేశాలతో బీసీవై పార్టీ న్యాయ విభాగం న్యాయవాది శ్రీనివాస్ యాదవ్ వెంటనే వారి తరపున రంగంలోకి దిగి బెయిల్ కోసం పిటిషన్ వేశారు. మంగళవారం వారికి బెయిల్ మంజూరు అయ్యింది. దీంతో కరేడు రైతులు, మహిళలు అధినేత రామచంద్ర యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## గూడూరి ఎరిక్షన్‌బాబు ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి అడుగు

పెద్దదోర్నాల మేజర్‌న్యూస్: దోర్నాల మండలంలోని తిమ్మాపురం గ్రామంలో 202 బూతులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ద్వారా ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి చంద్రబాబు ప్రవేశ పెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ 8 కో కన్వీనర్ మరియు ఒంగోలు పార్లమెంట్ టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి పసుపు సైనికుడు ఈదర మల్లయ్య నాయకులు నిలూరి. గోవిందు .పత్తి చిన్న కాశయ్య .మండ్ల రాములు .మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చీమకుర్తిలో అక్రమ మద్యం ధ్వంసం

### 18 కేసులలోని 157 మద్యం సీసాలు

### వాహనాల వేలం 5వ తేదీకి వాయిదా: ఎక్సైజ్ సిఐ ఎం.సుకన్య



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ వారిచే సీజ్ చేసిన 18 కేసులోని 157 మద్యం సీసాలను డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ అధికారి, ఒంగోలు గారి ఆధ్వర్యంలో మంగళవారం చీమకుర్తి ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో ధ్వంసం చేయడం జరిగింది.

**వాహనాల వేలం వాయిదా**

ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ వారిచే సీజ్ చేసిన రెండు వాహనములు (ఆటో మరియు హీరో హోండా స్ప్లెండర్ ప్లస్) డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఆధ్వర్యంలో వేలం వేయగా ఎవరూ పాల్గొనక పోవటంతో, అందువలన ఆగస్టు 5వ తేదీన చీమకుర్తి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో (ఆటో మరియు హీరో హోండా స్ప్లెండర్ ప్లస్ )వేలం వేయడం జరుగుతుందని, కావున ఆసక్తి కలిగిన వ్యక్తులు చీమకుర్తి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ నందు వేలం పాల్గొనవలసినదిగా చీమకుర్తి ఎక్సైజ్ సి.ఐ.,ఎం సుకన్య కోరారు.

## కొండారెడ్డిపల్లి, లక్ష్మక్కపల్లి గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'




తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కొండారెడ్డిపల్లి, లక్ష్మక్కపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి పి జోష్నాదేవి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సహాయ వ్యవసాయ సంచాలకులు మార్కాపురం డి.బాలాజీ నాయక్ రైతులను ఉద్దేశించి మాట్లాడారు. మెట్ట పంటలు ప్రధానంగా కందిని, అంతర పంటగా మినుమును సాగు చేసుకోవాలని తెలియజేశారు. మెట్ట పంటలు సాగు చేయడం వలన తక్కువ పెట్టుబడితో దిగుబడులను పొందుకోవడానికి వీలుగా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా మెట్ట వరి పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. లింగ నిర్ధారిత వీర్యం ఇప్పుడు అందుబాటులో ఉంది. ఒక వీర్య నాలిక ధర కేవలం 150 రూపాయలు మాత్రమే. దీనివలన 90 శాతం పెయ్య దూడలు జన్మించే అవకాశం ఉంది కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి పి.జోష్ణ దేవి ఈ-పంట నమోదు, పియంఎఫ్‌బివై పంటల బీమా, కౌలు రైతుల గుర్తింపు కార్డులు జారీ మొదలగు వ్యవసాయ శాఖ పథకాలను రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ దేవేంద్ర గౌడ్, విహెచ్ఎ సుస్మిత, కొండారెడ్డిపల్లి, లక్ష్మక్కపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సామాజిక అంశాలపై అవగాహన పెంచుకోవాలి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: సామాజిక అంశాలపై విద్యార్థినిలు అవగాహన పెంచుకోవాలని చీమకుర్తి ఎస్ఐ కృష్ణయ్య సూచించారు. మంగళవారం చీమకుర్తి పట్టణంలోని గురుకుల బాలికల పాఠశాలలో సైబర్ నేరాలు, మహిళలపై జరుగుతున్న నేరాలు,రోడ్డు ప్రమాదాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్సై కృష్ణయ్య మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాలు వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్ మరియు చట్టాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని పక్కనపెట్టి కక్ష్య సాధింపునకు పాల్పడటం దుర్మార్గం: కోన



కర్లపాలెం, మేజర్‌న్యూస్: పార్టీలు చూసి పథకాలు అమలు చేయడం రాజకీయ వ్యవస్థలో రాజ్యాంగ విరుద్ధం అని దీనిని అన్ని రాజకీయ పార్టీలు ఖండించాల్సిన అవసరం ఉందని మాజీ డిప్యూటీ స్పీకర్ బాపట్ల వైసిపి ఇంచార్జ్ కోన రఘుపతి స్పష్టం చేశారు. కర్లపాలెం మండలం యాజలి గ్రామంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ రచ్చబండ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ పార్టీకి ఓటు వేసిన వారికి అసలు ఏమీ పనులు చేయవద్దని ముఖ్యమంత్రి స్థానంలో ఉండి రాజ్యాంగానికి విరుద్ధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు చేయుట ఎంతో దారుణమన్నారు. గత ప్రభుత్వంలో కులాలు మతాలు పార్టీలు చూడకుండా పథకాలు అమలు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దక్కుతుందన్నారు. రాజకీయాల్లో అలాంటి విలువలు విశ్వసనీయత పాటిస్తే నేడు ముఖ్యమంత్రి స్థానంలో ఉండి పార్టీలు చూసి పనులు చేయండి అని వ్యాఖ్యానించటం రాజ్యాంగం విరుద్ధం కాదా అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినప్పుడు మనం చేసిన ప్రమాణాలు ఒక్కసారి గుర్తుకు తెచ్చుకొని పనులు చేయాలన్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి పరిపాలన ఒక సువర్ణ అధ్యయమని అనంతరం నాటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాలకు మరింత చేరువ అయ్యేలా నవరత్నాలు తీసుకొని వచ్చి వాటి ద్వారా పరిపాలన గడప వద్దకే తీసుకొని వచ్చారన్నారు. నేడు ఆ వ్యవస్థలు నిర్వీర్యం చేసి రాజకీయ కక్షల కోసం యంత్రంగాన్ని వాడుకుంటున్నారనీ ఆయన విమర్శించారు. ప్రజలు వీటిని గుర్తించి ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాను ప్రసాద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సీతారాం రెడ్డి, ఎంపీపీ వనజ, యూత్ కార్యదర్శి జయ భారతి రెడ్డి, మండల యూత్ కన్వీనర్ సాగర్, వైసిపి నాయకులు యాకోబ్ బెనర్జీ రవి, రమేష్, ఎంపీటీసీలు ఆసిఫ్ అమీర్,ఉప సర్పంచ్ కృష్ణంరాజు, సీతాపతి హరిబాబురాజు, పెరుగు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే తనయుడి జన్మదిన వేడుక

### పార్టీకి భవిష్యత్ నాయకుడు జయసింహారెడ్డి, పువ్వాడి వెంకటేశ్వర్లు



పామూరు, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీకి చైతన్యం నింపే యువనేత ముక్కు జయసింహారెడ్డి ఆయనలో ఉన్న నాయకత్వ గుణాలు ప్రజాప్రియత వెనుక ఏమాత్రం రాజకీయ కోరికలకూ కాదు సేవా తపనకే ప్రతిరూపం అని మండల టిడిపి అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు ప్రశంసించారు.కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తనయుడు జయసింహారెడ్డి జన్మదినోత్సవాన్ని మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో కేక్ కటింగ్‌తో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు హాజరై జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.జయసింహారెడ్డి లాంటి యువత తెలుగుదేశానికి కొత్త ఊపిరి. ఆయనను చూసి పార్టీలో కొత్త తరాలు ముందుకు వస్తున్నాయి. ఇదే పార్టీ పునర్నిర్మాణానికి శుభ సంకేతం అని పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, టిడిపి నేతలు బొల్లా నరసింహారావు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, సయ్యద్ అమీర్‌బాబు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), ఉప్పలపాటి హరిబాబు, పందిటి హరీష్, యిర్రి కోటిరెడ్డి, మెంటా నరసింహారావు, మన్నం రమణయ్య, ఖాజా రంతుల్లా, కావేరి రసూల్,యారవ ప్రసాద్ రెడ్డి, షేక్ హాజీ గౌస్, షేక్ గౌస్ బాషా, తోట రవి, పిడుగు శ్రీను, నొస్సం నాగేంద్రచారి, ఆర్ ఆర్ రఫీ, మోబినా మౌలాలి, ధనింకుల రవి, హజరత్, గోళ్ళ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కలసిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



కనిగిరి, మేజర్‌న్యూస్:ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాను మంగళవారం కనిగిరి మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్‌గఫార్ మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టర్ బాధ్యతలు చేపట్టి సంవత్సరం పుర్తయన సందర్భంగా శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లడుతూ కనిగిరి పురపాలకసంఘం అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయింపు, రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల సమస్యలను పరిష్కరించారని తెలిపారు.కనిగిరి మునిసిపాలిటి అభివృద్ధి, మౌలిక వసతులు పెంచాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి నట్లు చెప్పారు. సానుకూలంగా స్పందింఛి త్వరలోనే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్‌గఫార్ తెలియజేసారు.

## ల్యాబ్ ఇన్‌చార్జ్ వినుకొండ రాజారావుకు అభినందనలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: విజయవాడ నగరపాలక సంస్థలో త్రాగునీటి వ్యవస్థ, మెరుగైన సురక్షిత మంచినీటి సరఫరా చేస్తున్నట్లు ప్రధానమంత్రి మోడీ మనకి బాత్‌లో ప్రశంసించటంపై ఆయా డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. విజయవాడ నీటి సరఫరా విభాగ అధికారుల, కార్మికుల శ్రమకు దేశస్థాయిలో గుర్తింపు రావడం ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. విజయవాడ మున్సిపల్ నీటి సరఫరా విభాగం కార్మికుల సంఘం నాయకులు చింతలపూడి సాంబయ్య, షేక్ ముస్తాక్,రాఘవ, యస్.రాజశేఖర్, వై.వెంకటేష్, పి.రత్నబాబు, జె.సాయినవీన్ శాంపిల్ టేకర్ సత్యనారాయణ తదితరులు ఐపిఎం లేబొరేటరీ ఇంచార్జ్ వినుకొండ రాజారావును కలిసిన తన ఆనందాన్ని పంచుకున్నారు. నగరంలోని అన్ని డివిజన్‌లలో నీటి నమూనాలను సేకరించి వాటిని ప్రయోగశాలలో రసాయనిక, మైక్రోబయాలజీ పరీక్షలు నిర్వహిస్తూ, సరైన సూచనలు చేస్తూ, కార్మికులకు సహకరిస్తూ, లేబొరేటరీ సిబ్బంది అందిస్తున్న చొరవకు అభినందనీయమని సీనియర్ నీటి నాణ్యత నిపుణులు వినుకొండ రాజారావు సేవలకు గుర్తుగా విజయవాడ ల్యాబ్‌లో ఘనంగా సన్మానించారు.

## విజనరీ సీఎం చంద్రబాబు అనితర సాధ్యులు: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



దర్శి మేజర్ న్యూస్.విజనరీ సీఎం చంద్రబాబు అనితర కృషీవలుడు ఆయన బ్రాండ్ ఇమేజ్ వల్లే సింగపూర్ తిరిగి పెట్టుబడులకు ముందుకు వచ్చిందని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో వివరించారు. గత వైసిపి ప్రభుత్వ వికృత వినాశ నాకర విధ్వంసకర చర్యలతో వెనుదిరిగిన సింగ పూర్ భాగస్వామ్యానికి తిరిగి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ మూడు రోజుల సింగపూర్ పర్యటన సత్ఫలితాలను ఇచ్చిందని అన్నారు. పోర్టులు, గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి రంగా లలో తిరిగి ఆంధ్ర రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేం దుకు ముందుకు రావడం శుభ పరిణామం అదే విధంగా రాజధాని అభివృద్ధి శరవేగంగా జరిగేం దుకు అంగీకారం తెలపడం చంద్రబాబు కృషీవలుడు అని చెప్పవచ్చునని డాక్టర్ లక్ష్మి అన్నారు. నాయకుడులో నిబద్ధత ఉంటే, అభివృద్ధి ఆకాంక్ష వుంటే సుసాధ్యమని నిరూపించగలి గారని అన్నారు. సింగపూర్ పర్యట నలో ఉండగానే సింగపూర్ ప్రభుత్వం అభివృద్ధి భాగస్వామ్యానికి అంగీకారం తెలుపుతూ ప్రకటన చేయడం శుభ పరిణామంఅన్నారు. సింగపూర్ మానవవనరుల సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి టాన్ సీ లెంగ్ కీలక ప్రకటన చేశారన్నారు. వివిధ రంగాలలో ఆంధ్రప్రదేశ్‌తో కలిసి ముందుకు వెళతామని ప్రకటించారని తెలిపారు. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్ ఉత్పాదన, ఇంధనం ఇలా ఆంధ్ర రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో అభివృద్ధి చెందిన సింగపూర్ భాగస్వామ్యులుగా ముందుకు వెళ్లేందుకు ఈ పర్యటన ఎంతో మేలు చేస్తుందన్నారు. అభివృద్ధి చెందిన దేశాల సాంకేతికతతో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి వైపు తిరిగి పరుగులు తీస్తున్నానడానికి సింగపూర్ పర్యటన ఒక నిదర్శనం అన్నారు. ఇదే స్ఫూర్తితో ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి లో భాగంగా మన దర్శి ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేసుకుందామని డాక్టర్ లక్ష్మి స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకి, పరిశ్రమల శాఖ మంత్రి టి జి భరత్‌కి డాక్టర్ లక్ష్మీ ప్రత్యేకంగా ఆంధ్ర రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## సూపర్ బజార్‌లో దళితుల షాపులకు తాళాలు

### మేనేజింగ్ డైరేక్టర్ సరేంద్రబాబును సస్పెండ్ చేయాలి

### జేసికి బాధితులతో కలిసి బిల్లా చెన్నయ్య వినతి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులో కో ఆపరేటివ్ సూపర్ బజార్ నందు గల దళితు కుటుంబాలకు చెందిన షాపులను బలవంతంగా తాళాలు వేసి హింసకు గురిచేస్తున్న సూపర్ బజార్ మేనేజింగ్ డైరెక్టర్ సురేంద్రబాబుని సస్పెండ్ చేయాలని రాష్ట్ర మాలమహానాడు అధ్యక్షుడు బిల్లా చెన్నయ్య డిమాండ్ చేశారు. మంగళవారం బాధితులతో కలిసి జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణకు బిల్లా చెన్నయ్య వినతి పత్రం అందజేశారు. తాళం వేసిన దళితులకు సంబంధించిన షాపును తెరిపించి వారు బిజినెస్ సజావుగా చేసుకునే విధంగా అవకాశం కల్పించాలని వినతి ద్వారా కోరారు. తక్షణమే జేసి స్పందించి ఈ విషయాన్ని జిల్లా డీసీఓ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేయాలని హామీ ఇచ్చారు. జేసిని కలిసిన వారిలో మాల మహానాడు ప్రకాశం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నత్తల క్రాంతి కుమార్, కొండేపి నియోజకవర్గ కన్వీనర్ గంజి రాంబాబు, జైపాల్ తదితరులు ఉన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభ మంగళవారం చీమకుర్తి పంగులూరు కృష్ణయ్య భవనంలో జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీ ఎంపీక జరిగింది. నూతన అధ్యక్షులుగా తన్నీరు సుజాత,కార్యదర్శిగా కంకణాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు గంగుల చెన్నకేశవులు, వంజా చెన్నయ్య, సహాయ కార్యదర్శిగా తొట్టెంపూడి రామారావు, జనరాజు పల్లి ఎలమంద, కమిటీ సభ్యులు బొంత భాస్కరు, %ఎ% అంజయ్య, ఆర్.రామకోటయ్య, జెన్నుపోగు మోష, గుంటూరు సాల్మన్, మన్నెమ్మ, రావురి వెంకట్రావు, కుంచాల చలపతిరావు, దమ్మాల వెంకటరావు, వేమా కొండయ్య, పసుపులేటి వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని ఉపాధి హామీ పనులు, బకాయి బిల్లు లు వెంటనే చెల్లించాలని మహాసభ డిమాండ్ చేశారు...



## హెచ్‌ఎం, జూనియర్ అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు

### రాగి జావ బదులు రాగి లడ్డు

### 325 కేజీలు తగ్గిన బియ్యం. నో ఎగ్స్ నో రికార్డ్స్

కొత్తపట్నం మేజర్‌న్యూస్: డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో రికార్డులు అమలు, మెనూ పాటించటం లోనూ ప్రభుత్వ నియమ నిబంధనలను ఉల్లంఘించినందుకు గాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జూనియర్ అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి ఆదేశించారు. మంగళవారం రాజుపాలెం, కొత్తపట్నం హైస్కూల్ నందు ఆకస్మిక తనిఖీ చేశారు. రాజుపాలెం హైస్కూల్ నందు ప్రహరీ గోడ లేదని ఎస్ ఎం సి చైర్మన్ ఉపాధ్యాయులు ఆమె దృష్టికి తేవడంతో జిల్లా కలెక్టర్ డి ఇ ఓ దృష్టికి తీసుకెళ్తామన్నారు. పాఠశాలకు 100 మీటర్ల లోపు పొగాకు సంబంధించిన పదార్థాలు అమ్మరాదని, అమ్మిన వారిపై చర్య తీసుకోవాలని ఎస్సై ను ఆదేశించారు. యువ శక్తి ప్రహరీ క్లబ్ కమిటీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కొత్తపట్నం హై స్కూల్ హెచ్‌ఎం తాళాలు తీసుకుని వెళ్లడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన పథకానికి రికార్డులు లో సంతకాలు లేకపోవడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. స్టాక్ రూమును పరిశీలించగా 325 కేజీలు బియ్యం తగ్గినట్లు మెనూలో రాగి జావా పెట్టకపోవడం గుర్తించారు దీనికి తోడు జావా బదులు రాగి లడ్డు ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం పరిచారు. గుడ్లు రిజిస్టర్లు పరిశీలించగా టేకెన్ మీల్ లో ఒక సంఖ్య కుకింగ్ ఏజెన్సీకి ఇవ్వడం మరొక సంఖ్య ఉండడం పట్ల రికార్డులను డిప్యూటీ డిఇఓ కార్యాలయానికి పంపాలని ఆదేశించారు. దీనిపై ఒంగోలు ఉపవిద్యశాఖ అధికారి చంద్రమౌలేశ్వరరావు తో ఫోన్లో మాట్లాడి పై విషయాలను తెలిపి రెండు రోజుల్లో పాఠశాలను సందర్శించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. దాదాపు 1000 మంది పిల్లలు ఉన్న పాఠశాలలో నో ఎక్స్ కోడిగుడ్లు అసలు లేవని ఈరోజు 500 కోడిగుడ్లు బయట కొనుక్కొచ్చామని చెప్పడంతో ఆశ్చర్యానికి గురయ్యారు. 500 కోడిగుడ్లు కొన్న బిల్లును చూపించాలని కోరగా కాగితం మీద రాసుకొచ్చిన పేపర్ ను చూపించడంతో ఆగ్రహం వ్యక్తం చేసింది. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు పాఠశాలల్లో లోపాలను వారికి స్పష్టంగా వివరించడం జరిగింది . బాలల హక్కుల పరిరక్షణ క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని తెలిపారు. . ఈ కార్యక్రమంలో కమిషన్ మరో సభ్యురాలు నీలిమ జిల్లా లీగల్ ప్రొబేషన్ అధికారి రత్న ప్రసాద్ ఎంఈఓ 1 తులసి కుమారి, ఎం ఈ ఓ 2 పద్మావతి, సమగ్ర శిక్ష సీఎం ఓ సోనీ రూతు, రాజుపాలెం హై స్కూల్ హెచ్‌ఎం డి రాజేష్, ఎస్ఎంసి చైర్మన్ మణికుమార్, ఎంపీటీసీ కోటేశ్వరరావు ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం జగన్నాథరావు హై స్కూల్ స్టాఫ్ సెక్రెటరీ హరిబాబు, ఇన్చార్జి హెచ్‌ఎం దేవకృపమ్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 31 వరకే పంట భీమా నమోదు



దర్శి మేజర్‌న్యూస్: రైతులు సాగు చేసిన పంటలకు జులై 31 వరకే పంటల భీమా నమోదుకు చివరతేదీ అని ఏవో కె.రాధా తెలిపారు. మండలంలోని రామచంద్రపురం గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ అధికారులు నిర్వహించారు. దరిశి ఏ డి ఏ బాలాజీ నాయక్ మాట్లాడుతూ రైతులు సాగుచేసిన పంటలకు ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలని కోరారు. అర్హులైన కౌలు రైతులందరూ సంబంధిత విఆర్‌ఓ ని కలసి కౌలు కార్డులు తీసుకోవాలని ఆయన కోరారు. అనంతరం మొక్కజొన్న పంటను రైతులతో కలిసి వ్యవసాయ అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు రైతులు పాల్గొన్నారు.